# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 8, నవంబర్ 2024 16 పేజీలు


## సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి



2లో...

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని, ప్రభాతవార్త: మంథని పట్టణంలోని గురువారం సత్యసాయి నగర్‌లో 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ చేశారు.

# రవాణా శాఖలో ప్రతి ఫైల్‌కో రేటు




**అధికారులకు, ప్రైవేట్ అసిస్టెంట్స్‌కు, రోజు సాయంత్రం ఎవరి ముడుపులు వారికి వచ్చి చేరుతాయి**

2లో..

కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త: డబ్బులు ఊరికే రావు అలాగే పనులు కూడా ఊరికే జరగవు... అనే కొత్త నినాదంతో కరీంనగర్ జిల్లా రవాణా శాఖ కార్యాలయం అధికారులు, సిబ్బంది కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఇంకేముంది అధికారులు అనుకుంటే రిజిస్ట్రేషన్, లైసెన్స్, పన్నులు, ఇతర పనులు ఫైల్స్ ముందుకు జరుగుతాయి. లేదంటే కొర్రీలు పెట్టి ఇది లేదు, అది లేదు అని ఆ ఫైల్ పక్కన పెడతారు. రవాణా శాఖ కార్యాలయానికి సామాన్య ప్రజలు వారి అవసరాల కోసం డైరెక్ట్ వస్తే పని కాదు, ఎవరో బయట వ్యక్తిని పట్టుకుంటే పని అయిపోతుందని అనే స్థితికి పరిస్థితులు చేరుకున్నాయి.అధికారుల ప్రైవేట్ సైనం ప్రతి పనికి ఒక రేటును నిర్ణయిస్తుంది.

# లిక్కర్ గోదాములో గోల్‌మాల్



2లో..

**డియం రాడు.. సిఎం స్పందించడు**

**ఔట్ సోర్సింగ్ ఉద్యోగులదే పెత్తనం**

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: అక్కడ ఉన్నతాధికారులు ఉండరు.. ఫోన్లకు స్పందించరు. ఇంట్లో ఉండి ప్రభుత్వ జీతాలతో పాటు భారీగా ముడుపులు తీసుకుంటూ ఉంటారు. ఆఫీస్‌కి వెళ్తే ఖాళీ కుర్చీలే దర్శనం ఇస్తాయి. పనులు అంతా చక్కబెట్టి అందిన కాడికి దండుకొని అధికారుల బాట పూలల్లో పెట్టి నెలకోసారి అప్ప చెప్పడం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల విధి. అక్కడ పని చేసే అవుట్సోర్సింగ్ సిబ్బంది, సిస్టమ్ ఆపరేటర్లు ఓ ప్రైవేట్ ఏజెన్సీకి చెందినవారు.



# గుప్పుమంటున్న గంజాయి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : కొందరు యువకులు, విద్యార్థులు యుక్తవయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగం పొంది కుటుంబానికి, పట్టణానికి, గ్రామానికి మంచి పేరు తెస్తారని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు మాత్రం దాని విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. కొందరు విద్యార్థులు, యువకులు మత్తు పదార్థలకు బానిసై అగాయిత్యాలు, దాడులు, ప్రేమ వ్యవహారాలు, తల్లి దండ్రులపై దాడులు జీవితాలను పాడు చేసుకుంటున్నారు.


2 లో..



- గంజాయి మత్తులో యువత
- విచ్చలవిడిగా సరఫరా, అమ్మకాలు
- ఇతర జిల్లాల నుండి సరఫరా
- గ్రామాలకు పాకిన గజాయి వాడకం
- తక్కువ ఖర్చుతో ఎక్కువ కిక్కు
- మత్తులో విద్యార్థినిలను వేధింపులు



# లిక్కర్ గోదాములో గోల్‌మాల్





మొదటి పేజి తరువాయి...

మొత్తం ఆఫీస్ వారే నడిపించేది. కరీంనగర్ ఐఎంఎల్ డిపో మేనేజర్ ఆఫీస్‌కి రాడు. చీఫ్ మేనేజర్ ఫోన్‌కి స్పందించారు. ఇంకేముంది అక్కడ అంతా ఒక పద్ధతి ప్రకారం ప్యాకేజీల రూపంలో నడుస్తుంది. ముడుపులు మాత్రం అందరూ చక్కగా పంచుకుంటారు. కరీంనగర్ పట్టణంలోని డీర్ పార్క్ సమీపంలో ఉన్న ఐఎంఎల్ డిపో లో పెద్ద ఎత్తున మద్యం తరలింపులో గోల్ మాల్ జరుగుతుంది. ఇదంతా అక్కడి అధికారులు, సిబ్బందికి కలిసి మూకుమ్మడిగా ముడుపులు పంచుకుంటున్నారు... డిపోకు వచ్చే మద్యం స్టాకు వివరాలు మద్యం దుకాణాలకు, బార్లకు, రెస్టారెంట్లకు ఇచ్చే స్టాకు వివరాలు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు చెప్పితే తప్ప బయటకి రాదు .వారిని అడ్డం పెట్టుకొని డిపో ఉన్నతాధికారులు పాల్పడే అవినీతి అంతా ఇంతా కాదు. డీడీలు చెల్లించిన.... స్టాకు లేదని సాకు చెబుతూ మద్యం దుకాణాలకు సరిపడా మద్యం ఇవ్వలేని పరిస్థితిని కొరతను సృష్టిస్తున్నారు. ఊరు బయట ఉంది కదా ఎవరికి తెలుస్తుంది అని బరితెగింపు తో పాటు మమ్మల్ని ఎవరూ ఏమీ అనరు అన్న ధీమాతో విచ్చలవిడిగా అందినకాడికి దండుకుంటున్నారు.... ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమకు వచ్చే పది పదిహేను వేల జీతంతో పదుల సంఖ్యలో వాహనాలు కొనుగోలు చేసి అదే ఐఎంఎల్ డిపోలో మద్యం రవాణా కోసం వినియోగించడం చూస్తే వారి అవినీతి ఇట్టే అర్థమవుతుంది. ఉన్నతాధికారులకు బినామీలు ఉంటారు... సమాచారం కోసం వెళ్ళిన వారిని ఆ బినామీలు ప్రైవేటు వ్యక్తులు ఫోన్లో బెదిరించడం కోస మెరుపు. .మా సర్ చాలా బిజీ ఉంటారని పోన్ లు చేసి చెప్తూ అసలు డిపో కు రానీ అధికారులను వెనకేసుకొస్తూ వారానికోసారి వెళ్లి అధికారుల ఇళ్లలో కరెన్సీ కట్టలు అప్పగించడమే వారి పని. ఇక ఐఎంఎల్ డిపోలో ఆబ్కారి శాఖ నుండి ఇన్స్పెక్టర్ స్థాయి ఉద్యోగి, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాల్సి ఉన్న..... డిపో అధికారులు ఇచ్చే మామూళ్ల మత్తులో పడి ఏ విషయం బయటకి పొక్కకుండా కాపల దారులుగా మిగిలిపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అనధికారికంగా జీరో మద్యం కూడా మద్యం దుకాణాలకు చేరవేస్తున్నట్లు అనుమానాలు ఉన్న.... నిర్ధారించేందుకు నికార్సైన అధికారి లేకపోవడం తో ఐఎంఎల్ డిపో రహస్యాలు బయటికి రావడం లేదు. వివరాల సేకరణ కోసం ఐఎంఎల్ డిపో ఆఫీస్ కి వెళ్తే అధికారులు ఉండకపోగా, ఫోన్లకు స్పందించారు .

# గుప్పుమంటున్న గంజాయి

మొదటి పేజి తరువాయి...

కొందరు రోమియో వేషాలు వేస్తూ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థినిలను వేధిస్తూ, చోరీలకు పాల్పడుతూ, ఇతరులపై దాడులు, ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వక పోతే దాడులు చేస్తూ జగిత్యాల జిల్లాలో విద్యార్థులు, యువత గంజాయి మత్తులో చిత్తవుతున్నారు. కొందరు విద్యార్థులు, యువకులు ఎక్కువ గంజాయి తీసుకునే వారు సైకోలుగా మారి అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, ఇతరులతో ఘర్షలను పడుతూ కేసుల పాలై కుంటుంభ సభ్యులను పోలీస్ స్టేషన్ ల చుట్టు తిప్పుతున్నారు. మద్యపానం సేవిస్తే ఎక్కువ ఖర్చు కాగా గంజాయి తక్కువ కర్చుతో మత్తు రావడంతో యువకులు, విద్యార్థులు గంజాయికి ఎక్కువగా బానిసౌతున్నారు. గత వారం రోజుల నుండి ఇల్లాలో గంజాయి తరలిస్తున్న 8 మంది వ్యక్తులను జిల్లా పోలీసులు అరెస్ట్ చెసి రిమాండ్ కు తరలించిన విషయం తెలిసిందే, గతంలో జగిత్యాల జిల్లాకు నిర్మల్, ఉట్నూర్,ఖనాపూర్, నిజామాబాద్, అదిలాబాద్, మంచిర్యాల, లక్షేట్‌పేట, బోదన్, కడెం, చిన్న బెల్లాల నుండి బోర్నపల్లి బ్రిడ్జి మీదుగా, తదితర ప్రాంతానుండి ఎక్కువగా గంజయి సరఫరా అవుతుండేది. పోలీసులు గట్టిగా నిఘ పెట్టడంతో మద్యలో కొంత వరకు పరఫరా తగ్గింది. కాగా ఈ మద్య కాలంలో మల్లి గంజాయి అదే ప్రాంతాల నుండి పరాఫరా ఎక్కువ కావడంతో పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించింది. 9 వతరగతి పిల్లల నుండి మోదలు కొని ఇంటర్, డిగ్రి విద్యార్థుల వరకు అనగా 14 నుండి 25 సంవత్సరాల యువకులు గంజాయి మత్తుకు భానిసై విపరీతంగా తాగు తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాల్టిలు ఉన్నాయి. కాగా పట్టణంలోని ధర్మపురి రోడ్డులోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రి కళాశాల ప్రాంతం, బైపాస్ రోడ్డు, భీరయ్య గుడి, మిషన్ కౌంపౌండ్, గంజ్ రోడ్, మంచి నీళ్లబావి, తీన్ ఖని, టిఆర్‌నగర్, పెరుకపల్లి, గొల్లపల్లి రోడ్, తాతమ్మగుడి,నర్సింగాపూర్ రోడ్డు, ప్రయివేట్ ఐటిఐ కళాశాల ప్రాంతం, నర్సింగాపూర్, దరూర్‌క్యాంపు, అచ్చుబండ గుడి , లింగంపేట రైల్వే ట్రాక్,కరీంనగర్ రోడ్, నిజామాబాద్ రోడ్ పట్టణ, ఊరి చివరి ప్రాంతాలు, చెట్ల పోదలు ఉన్న ప్రాంతాలలో ఉదయం మద్యహ్నం, రాత్రి సమయాల్లో ఎక్కువగా అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నారు. కనిపించిన ద్వీచక్ర వాహనాలను దొంగి లించి కొంతదూరం తీసకేల్లడం అక్కడే పడేసి వెల్లడం, కొందరు ఇతర ప్రాంతలకు తరలించి వాహనాలను తక్కువ దరలకు విక్రయించడం జరుగుతుంది. కాగా మంచినిళ్ల భావి ప్రాంతంలో గతంలో ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహం ఉండేది. అభవణం గత కొన్ని సంవత్సరాలు కాలి గా ఉండడంతో అ పాత భవణంలో యువకులు ఉదయం, మద్యాహ్నం, రాత్రి సమయాలలో అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నట్లు అప్రాంత కాలని వాసులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా కరీంనగర్ రోడ్డులోని టిఆర్‌నగర్‌లో అన్ని రకాల వ్యవహారాలు జరుగుతుంటాయి. అప్రాంతలో 24 గంటలు ఎవరో వస్తుంటారు పోతుంటారు జన సంచారం ఎక్కువగా ఉంటుంది. అప్రాంతంలో ఎక్కువగా గంజాయి సేవించే వ్యక్తులు ఉన్నరని ఈ ప్రాంతంలో ఎక్కువగా ఘర్షణలు జరుగుతున్నాయని ఈ ప్రాంతంలో పోలీసుల నిఘ ఎక్కువగా ఉండాలని అప్రాంత వాసులు కోరుతున్నారు. అంతే కాకుండా కొంత కాలం నుండి గ్రామీణ ప్రాంతాలలో కూడ యువత గంజాయి ఎక్కువ సేవిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, భీర్‌పూర్, ధర్మపురి, మల్యాల, మెడిపల్లి , గొలపల్లి,ఇబ్రహింపట్నం, వెల్గటూర్, కథలాపూర్, రాయికల్, కొడిమ్యాల మల్లాపూర్ జిల్లాలోని అన్ని మండలాల తో పాటు, సారంగాపూర్ మండలంలోని రేచపల్లి,బట్టపెల్లి పోతారం, లక్ష్మిదేవిపల్లి, రంగాపేట, పెంబట్ల కోనాపూర్ పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రి సమయంలో ఎక్కువగా గంజాయి సేవిస్తున్నారు. పలు గ్రామాలలో , మండలాల్లో జోరుగా గంజయి సరఫరా అవుతుండగా యువత దానికి భానిస అవుతున్నారు. యువత గంజాయితో పాటు, మెడికల్ షాపులలో దోరికే వైట్‌నర్, దగ్గు సిరఫ్‌లు ఎక్కువగా తాగుతున్నట్లు సమాచారం. మొదట విద్యుర్థులకు ఉచితంగా త్రాగించి అలవాటు చేస్తారు. అలవాటు అయిన విద్యార్థులు ఇంటి వద్దనుండి డబ్బులు తీసుకోని గంజాయి కొనుక్కోని తనతోపాటు తన మిత్రులకు అలవాటు చేస్తున్నారు.ఒక సారి అలవాడు పడ్డ వ్యక్తి అ గంజాయి త్రాగే వరకు తన మనసు తన అదీనంలో ఉండదు. దీంతో ఇంట్లో , బయట ఘర్షనలు పడుతుంటారు. కొందరి ఇళ్లలో తన తండ్రి దుభాయి, గల్ఫ్ దేశాలలో ఉండగా ఇంట్లో ఎదో ఒక అబద్దాలు చేపుతూడబ్బులు ఇంటి నుండి తీసుకేల్తు గంజాయి కొనుగోలు చేస్తు జల్సాలకు అలవాటు పడుతున్నారు. అంతే కాకుండా ఉదయం నుండి యువకులు గంజాయి సేవించి ఉండడంతో రోడ్డు పై వేల్లుచున్న వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్థించడం,ఘర్షనలకు పాల్పడడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు పేర్కొంటున్నారు. వారి వారి ఇండ్లలోకి రాత్రి 12, నుండి 2 గంటల మద్య వెల్లడం జరుగుతుంది. ఇంట్లో మందలిస్తే ఘర్షణలు చేయడం తల్లిదండ్రులపై దాడులు చేయడం, కర్రలతో, రాడ్లతో దాడి చేయడం జరుగుతుంది, అడిగిన కాడికి డబ్బులు ఇవ్వాలి లేదా దాడి చేయడం లేదా అత్మహత్య చేసుకుంటానని బెదిరించడం జరుగుతుంది. దీంతో చేసేది తల్లి దద్రులు డబ్బులు ఇవ్వవలసి వస్తుంది. గంజాయి సేవించి కొన్ని ప్రాంతాలలో కళాశాలలకు వెల్లడంతో విద్యార్థినులను భయాందోళనకు గురిచేస్తున్నట్లు సమాచారం. విద్యార్థినిలు ప్రదానోపాధ్యాయులకు, కళాశాల ప్రిన్సిపల్స్‌కు, తల్లిదండ్రులకు, చెప్పలేక మదన పడుతూ భయాందోళనకు గురువుతున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాలలో మామిడి తోటలలో విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. రాష్టంలో యువత మత్తు పదార్థాలకు భానికస కావద్దని, భవిష్యత్తు నాసనం చేసుకోవద్దని , నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి మత్తు పదార్థలు, పంజాయి వంటి వాటిని పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని రాష్టంలో పత్తు పదార్థలు సరఫరా, క్రయ, విక్రయాలు జరుగకుండా కట్టడి చేయాలని పోలీస్ ఉన్నతదికారులకు అదేశాలు జరిచేసిన విషయం తెలిసిందే. గంజాయి సరఫరా ఇతర ప్రాంతాలనుండి విచ్చల విడిగా సరఫరా అవుతు,క్రయ విక్రయాలు ఇంత జరుగుతున్న పోలీసులకు విషయం తేలిసే జరుగుతుందని పలువురు అరోపిస్తున్నారు. నిఘ వ్యవస్థ,పోలీసు వ్యవస్థ ఎందుకు అరికట్టలేక పోతుందని పలువురు విమర్షిస్తున్నారు. గంజాయి మత్తుకు బానిసైన యువత వారి భవిష్యత్తు సర్వనాసనౌ అవుతుందని దీనిపై ఎందుకు గట్టి చర్యలు తీసుకోవడం లేదని అనేక మంది అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంజాయికి భానిసైన యువకులు జీవితాలు వ్యర్థం అవుతున్నాయని, వారి కుటుంభాలు అస్థవ్యస్తం అవుతున్నాయని, గంజాయి అలవాటు పడ్డ యువకులు కొదరు మృతి చెందగా, కొందరు పిచ్చివాల్లు అవుతున్నారని వారి వారి కుటుంబాలు దుక్కసాగరంలో మునుగుతున్నాయి. ఇప్పటికైన పోలీసు, సంభందిత అధికారలు ఇతర ప్రాంతాలనుండి జగిత్యాల జిల్లాకు సరఫరా అవుతున్న గంజాయిని అరికట్టాలని, జిల్లాలో క్రయ, విక్రయాలు జరుపుతున్నా వ్యక్తులపై చట్ట ప్రకారం గట్టి చర్యలు తీసుకో ని యువతను, వారి కుటుంబాలను కాపాడాలని కోరుతున్నారు.




# రవాణా శాఖలో ప్రతి ఫైల్ కో రేటు

మొదటి పేజి తరువాయి...

అయితే రెట్ ప్రకారం కార్యాలయంలో ఫైల్స్ ఆమోదం పొందుతాయి. లేకపోతే రూల్స్ చెప్పి వెనక్కి పంపిస్తూ ఉండటం వారికి వెన్నతో పెట్టిన విద్య. ప్రభుత్వం ఇచ్చే జీతాలు చాలవన్నట్టు లంచాల మోజులో పడిన అధికారులు గతంలో జరిగిన ఎసిబి దాడులు, సంఘటనలు కూడా గుర్తుకు రాకపోవడం గమనార్హం. రవాణా శాఖలో కొంతమంది అధికారులు ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకొని మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు...అధికారులు ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ వ్యక్తులు,అధికారులకు కేటాయించిన కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చే వారిని సైతం బెదిరింపులకు గురి చేస్తున్నారని సమాచారం...ఇక వారు ప్రతి రోజూ సాయంత్రం కాగానే ముడుపులు అధికారులకు చేరవేసే పనుల్లో నిమగ్నమవుతారు...ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయానికి తీసుకువచ్చిన ఫైల్స్ ను పూర్తిగా పరిశిలించకుండానే,ఆమోదించడం అధికారుల అవినీతికి పరాకాష్టగా నిలుస్తోంది.

# సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని లో నూతనంగా నిర్మిస్తున్న కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ భవనం పనులు త్వరితగతిన పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రభుత్వం క్రమ పద్ధతిలో చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్యారెంటీ లను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్య, ఆరోగ్యశ్రీ పరిధి పది లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేశామని అన్నారు. రైతులకు 2 లక్షల వరకు ఉన్న రుణాలను పూర్తిగా మాఫీ చేస్తూ 18 వేల కోట్ల పైగా నిధులు నిధులు జమ చేశామని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. గతంలో మాదిరిగా మిల్లుల వద్ద రైతులకు ఎటువంటి కోతలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని, 48 గంటల వ్యవధిలో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. రైతులు కూడా భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి కోరారు. భవిష్యత్తులో ప్రజల కోసం ప్రణాళికల తయారు చేసేందుకు అంకెలు చాలా అవసరమని , ఇందు కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసిన తరువాత స్టిక్కర్ వేయని ఇండ్లను గుర్తించి వాటికి గల కారణాలను తెలుసుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రస్తుతం అందుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు గాని, భవిష్యత్తులో అమలు చేసే పథకాలకు ఎటువంటి సంబంధం లేదని, సర్వే వల్ల పథకాలు ప్రజలు కోల్పోతారని కొంతమంది అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని , ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్ రావు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ రావు , మందని బ్రాంచ్ మేనేజర్ ఉదయ శ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బాలికల సమగ్ర అభివృద్ధి కోసం గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్‌ల ఏర్పాటు

- నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- రాజన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 07, ప్రభాతవార్త :



బాలికల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ 2024 - 25 సంవత్సరంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా పాఠశాలలో బాలికలకు ఉన్న సమస్యల పరిష్కారం, గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థ ఏర్పాటు, జెండర్ ఇష్యూస్ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన, బాలికలకు తమకు గల హక్కులపై అవగాహన కల్పన వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో హెడ్ మాస్టర్ చైర్ పర్సన్ గా, గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ కన్వీనర్ గా, ప్రతి తరగతి నుంచి యాక్టివ్ గా ఉండే ఇద్దరు గర్ల్స్ , మహిళా పోలీస్ కానిస్టేబుల్, షీ టీం సభ్యులతో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, హై స్కూల్స్ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఇటువంటి క్లబ్స్ ఏర్పాటు జరగాలని కలెక్టర్ తెలిపారు. విద్యా సంస్థల్లోని మహిళలు తమ సమస్యల పై ఫిర్యాదు చేసేందుకు జిల్లా వెబ్ పోర్టల్ లో లింక్ ఏర్పాటు చేయాలని, అలాగే పాఠశాల, కళాశాల స్థాయిలో ఫిర్యాదుల స్వీకరణ కోసం ఫిర్యాదు పెట్టె లను ఏర్పాటు చేయాలని, ఆన్లైన్ యూఆర్ఎల్ పట్ల ప్రచారం కల్పించాలని, మహిళలు అజ్ఞా తంగా ఉంటూ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వివరాలు ఎట్టి పరిస్థితిలో బయటికి చెప్పమని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ద్వారా పాఠశాల స్థాయిలో నెలకు ఒకసారి ప్రత్యేక సెషన్స్ నిర్వహించి గుడ్ టచ్, బాడ్ టచ్, ఈవ్‌టీజింగ్, స్టాకింగ్, వాయిలెన్స్, చైల్డ్ అబ్యూస్ ,బాల్య వివాహాలు వంటి సమస్యల పై ఫిర్యాదుల నమోదు వాటి పరిష్కారం, ఆర్థిక అక్షరాస్యత, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన, ఆరోగ్య సమస్యలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాల పట్ల పాఠశాల బాలికలకు సంపూర్ణ అవగాహన కలిగించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలు మహిళల కోసం చేపట్టిన భేటీ బచావో బేటి పడావో వంటి కార్యక్రమాలు, అనేమియా నివారణ కోసం తీసుకోవాల్సి న చర్యలు, మహిళల శారీరక ఎదుగుదల కోసం తీసుకోవాల్సి న పౌష్టికాహారం వంటి వివిధ అంశాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మహిళల వేధింపుల నివారణకు ఉన్న చట్టాలు, పోక్సో చట్టాలు, నిర్భయ యాక్ట్ ల పై ప్రచారం చేయాలని అన్నారు. పాఠశాలల్లోని బాలికలకు ఐఐటి, నీట్, న్యాయ శాస్త్రం, వంటి పోటీ పలు ఉన్నత స్థాయి పరీక్షలు, వారికి అందుబాటులో ఉన్న వివిధ రంగాలలోని కెరియర్ ఆప్షన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల స్కాలర్షిప్స్, ప్రతిభ పురస్కారాలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్, డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం. డిఎంహెచ్ఓ వసంతరావు, పోలీస్ ,విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 24గంటల్లోనే చాకచక్యంగా కిడ్నాప్ కేసును చేధించిన వేములవాడ పోలీసులు

- స్పెషల్ టీంతో మహారాష్ట్రలో ఇద్దరు కిడ్నాపర్స్ అరెస్ట్
- వివరాలను వెల్లడించిన వేములవాడ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్
- కిడ్నాప్ అయిన మహిళను సురక్షితంగా ఇంటికి చేర్చిన పోలీసులు

వేములవాడ, ప్రభాతవార్త.

మహిళ కిడ్నాప్ కేసును చాకచక్యంగా 24గంటల్లోనే వేములవాడ పట్టణ పోలీసులు చేధించారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన లాలూ నాగోరావ్ దయారంగ లోడ్, అతని భార్య పంచతులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వేములవాడ పట్టణ పరిధి కోడిముంజ ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన పల్లపు శ్రీను మహారాష్ట్రకు చెందిన లాలూ నాగోరావ్ దయారంగ లోడ్, మరికొంత మంది వ్యక్తులు కూలి పనులు చేయ డానికి లేబర్ల కోసం ఒప్పందం చేసుకొని లాలు నాగోరావ్ దయారంగ లోడ్ వద్ద పల్లపు శ్రీను డబ్బులు తీసుకున్నాడని తెలిపారు. శ్రీను లేబర్లను పంపకపోవడంతో వారి మధ్యలో లేబర్లకు సంబంధించి డబ్బుల విషయంలో గొడవలు వచ్చాయని తెలిపారు. పల్లపు శ్రీను వద్ద ఎలాగైనా డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశ్యంతో లాలూ నాగోరావ్ దయారంగ లోడ్ అతని భార్య పంచతుల, మరో నలుగురు వ్యక్తులు కోడిముంజకు గురువారం చేరుకొని, ఇంటి వద్ద పల్లపు శ్రీను లేకపోవడంతో అతని తల్లి బీమాబాయిని కిడ్నాప్ చేసి మహారాష్ట్రలోని నాందేడుకు తీసుకెళ్లారని తెలిపారు. బీమాబాయి మనవడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీసులు




కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రెండు బృందాలు నాందేడ్‌కు వెళ్లినట్లు తెలిపారు. అక్కడి పోలీసుల సహకారంతో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిం దని, మరో నలుగురు పరారీలో ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. 24గంటల్లోనే కిడ్నాప్ కేసును చేధించి, మహిళను సురక్షితంగా ఇంటికి చేర్చిన వేములవాడ పట్టణ పోలీసులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

# వివాహిత ఆత్మహత్య

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

మండలంలోని మోహన్‌రావుపేట్ గ్రామానికి చెందిన బొడ్డు రజిత (38) అనే వివాహిత వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొడ్డు రజిత భర్త రాజేందర్ ఉపాధి నిమిత్తం ఖతార్ దేశం వెళ్లాడు. రజిత గత మూడు సంవత్సరాల నుండి మానసిక ఆరోగ్య స్థితి సరిగా లేక బాధపడుతుంది. ఈ క్రమంలో ఈ నెల 6వ తేది ఉదయం ఇంట్లో లేచేసరికి రజిత ఇంట్లో లేకపోడవం, వెతికిన ఆచూకీ లభించకపోవడంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 7న ఉదయం రజిత మామ లక్ష్మీరాజం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా బావిలో పడి చనిపోయినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు వివరించారు. మృతురాలికి భర్తతో పాటూ ఇద్దరు కూతుర్లున్నారు.

# విద్యార్థులు మొబైల్ ఫోన్ అతి వాడకం తగ్గించాలి

### మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం రోజున మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రంలో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శైలజ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్ అతి వాడకం తగ్గించాలని, చదువుపైన ప్రత్యేక దృష్టి సారించాలని, భవిష్యత్తుకు బాటలు వేసే ఇంటర్మీడియట్ చదివే వయస్సు లో తాత్కాలిక సంతోషాలకు, ఆనందాలకు, అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. పిల్లల అలవాట్లను తల్లిదండ్రులు నిత్యం గమనించాలని, ఒకవేళ చెడు అలవాట్లు కనిపిస్తే మొగ్గ ప్రాయంలోనే వాటిని తుంచి వేయాలని వారు కోరారు. ఇంచార్జీ ప్రిన్సిపాల్ ఇల్లందుల సంపత్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# తాళం వేసే ఇంట్లో చోరీ

### -రెండు తులాల బంగారు, 34 తులాల వెండి వస్తువులు అపహరణ

గంభీరావుపేట ప్రభాతవా

త్తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన నేతి కుంట దేవవ్వ ఇంటికి తాళం వేసి వారం రోజుల క్రితం హైదరాబాద్ వెళ్ళింది బుధవారం రాత్రి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటికి వేసిన తాళం పగలగొట్టింది. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువాలోని రెండు తులాల వివిధ రకాల బంగారు ఆభరణాలు 34 తులాల వెండి ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు వెళ్లినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు భర్త సత్యం ఆరోగ్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ వెళ్ళినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మైదంబండ మానేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున ట్రాక్టర్‌ను గురువారం పట్టుకున్నట్లు ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మం డలం మొట్లపల్లి గ్రామానికి చెందిన పోగుల గణేష్ టిఎస్ 22హెచ్ 9318 నెంబర్ గల ట్రాక్టర్ ద్వారా మైదం బండ మానేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా, గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న పోగుల గణేష్‌పై కేసు నమోదు చేసి, పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

# పెగడపల్లి పోలీస్ స్టేషన్‌ను డిఎస్పీ తనిఖీ

పెగడపల్లి- ప్రభాతవార్త :



వార్షిక తనిఖీల్లో భాగంగా పెగడపల్లి పోలీస్ స్టేషన్‌ను జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ గురువారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారికి కావలసిన సేవలను అదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల్యాల సిఐ నీలం రవి, ఎస్ఐ సిహెచ్.రవి కిరణ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని లింగాపూర్ గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు గురువారం వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి హేమలత మాట్లాడుతూ పశువులు ఉండే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మతిన్, వినీత్, నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి లావణ్య, నాయకులు పూసాల తిరుపతి, బాలుసాని రాజన్న , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి... సేవ చేస్తా..

**ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి**

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని అవకాశం ఇవ్వండి.. సేవా చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ నరేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఇస్టాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల తనకు ఓట్లు వేసి గెలుపించాలని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల విద్యాసంస్థలకు ధీటుగా విద్యాబోధనతో తెలంగాణ ఖ్యాతిని ఇనుమడిం పజేశారన్నారు. పట్టభద్రుల ఓటింగ్ నమోదు తాము సఫలీకృతమైనట్లు, టీమ్ వివన్నార్ కృషితో సుమారు లక్ష పైచిలుకు మంది కొత్త ఓటర్లను నమోదు చేపించామన్నారు. విద్యా రంగ, నిరుద్యోగ యువత, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలను



పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి బరిలో నిలుస్తున్న పట్టభద్రుల ఆశీర్వదించి శాసనమండలికి ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా శేఖర్‌రావు గెలిపిద్దాం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త




పట్టభద్రుల ఎమ్మెల్సీ యాదగిరి శేఖర్‌రావును గెలిపించాలని పట్టణంలోని లిటిల్ జీనియస్ ప్రైమరీ స్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ట్రస్మా అనేది ఒక కుటుంబ నేపథ్యం గల సంఘం మన ట్రస్మా నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా మనలో ఒకడు మన మంచి, చెడలు చూసే వ్యక్తి అలాంటి వారు చట్ట సభల్లో ఉంటే మన పాఠశాలల వ్యవస్థ బాగుండటానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్సీ శేఖర్‌రావును గెలిపించుకుందామని ట్రస్మా సభ్యులందర తీర్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్‌రావు మాట్లాడుతూ ట్రస్మాలో ఉన్న పాఠశాలల కరస్పాండెంట్లు అందరు నా కుటుంబ సభ్యులని, ఈ కుటుంబ బాగుకోసం శాయ శక్తులా కృషి చేస్తానన్నారు. గతంలో జరిగిన కారణాలు వేరని కానీ ఇప్పుడు మాత్రం తప్పుకునే పరిస్థితి లేదని రాజకీయాలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సేవ దృక్పథంతోనే రాజకీయాల్లోని వచ్చామన్నారు. ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మనం చట్ట సభల్లో ఉంటే మన వాణి వినిపించే అవకాశం ఉంటుందని, ట్రస్మా మిత్రుల సహకారంతో భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి బండి మహదేవ్, జిల్లా గౌరవాధ్యక్షులు రవి ప్రసాద్, కోరుట్ల పట్టణాధ్యక్షుడు చౌకి రమేష్, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పలు మండలాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**-తృటిలో తప్పిన పెనుప్రమాదం**

**-6గురికి గాయాలు... ఆస్పత్రికి తరలింపు**

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గురువారం ఉదయం సుమారు 5గంటల ప్రాంతంలో జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు మున్సిపల్ లేబర్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో 6గురు కార్మికులకు తీవ్ర గాయాలు కాగా, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వివరాల ప్రకారం స్థానిక కొత్త బస్టాండ్‌నుండి చెత్త సేకరణ కోసం నంది చౌరస్తా వైపు వెళ్తున్న మున్సిపల్ ట్రాక్టర్‌ను జగిత్యాల వైపు నుండి నిజామాబాద్ వెళ్తున్న బోధన్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుండి ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ట్రాలీ బోర్ల పడడంతో అందులో ప్రయాణీస్తున్న ఆరుగురు పారిశుద్ధ్య కార్మికులు కార్తీక్, రాధ, సుగుణ, తార, గంగు, రేణుకలను తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించగా, మెరుగైన వైద్యం కోసం జగిత్యాల ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మున్సిపల్ కమీషనర్ బటుట తిరుపతి ఘటన స్థలానికి చేరుకొని కార్మికులకు దగ్గరుండి వైద్య సేవలు అందించి వారికి భరోసా కల్పించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్మికుల యోగక్షేమాలపై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులు ఆరా తీశారు.

## పొలంబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎడిఈ నాయక్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం మోరపల్లిలో గురువారం పొలం బాటను ఏడిఈ జవహార్ లాల్ నాయక్ నిర్వహించారు. రైతులు పొలాల వద్ద స్టార్టర్లు ఫీజులు స్టార్ట్ డబ్బాలు నాణ్యంగా ఉండేలా చూడాలని తెలిపారు. లో ఓల్టేజీ సమస్య రాకుండా కెపాసిటర్లను అమర్చుకోవాలని తెలిపారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయరాదని అన్నారు. విద్యుత్ సమస్యలు ఎదురైతే టోల్‌ఫ్రీ నెంబర్ 1912 సమాచారం అందించాలని తెలిపారు. ఇందులో చల్‌గల్ ఏఈ శ్రీదర్, విద్యుత్ సిబ్బంది ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఆరు బయట విద్యార్థులు స్నానాలు చేయాల్సిన దుస్థితి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపల్ పరిధిలోని లింగంపేట మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల బాలుర పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఆరు బయట స్నానాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. గత పది రోజులుగా బోరింగ్ పనిచేయకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే శీతాకాలం ప్రారంభం కావడం చలి పెడుతున్న తరుణంలో 10 రోజుల నుంచి ట్యాంకర్ల ద్వారా ఆరు బయటే ఉదయం వేళ చన్నీళ్ల స్నానాలు చేయాల్సి వస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. దీనిపై వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

# కోరుట్ల వార్త

## పారిశుద్ధ్య కార్మికులను ఆదుకుంటాం

**- జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల, ప్రభాతవార్త



విధుల్లో ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు గాయపడిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఆదుకుంటామని, క్షతగాత్రులను మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలో పాత బస్టాండ్ వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య ట్రాక్టర్‌ను ఢీకొని ఆరుగురు మున్సిపల్ సిబ్బందికి గాయాలు కాగా పరిస్థితిపై ఆరా తీశారు. కోరుట్ల మున్సిపల్ చైర్మెన్, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి గాయాల పాలైన పారిశుద్ధ్య సిబ్బందికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని సూచించారు. కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. విధుల్లో ఉండే పారిశుద్ధ్య కార్మికులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రం సందర్శన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను ప్రత్యేక అధికారి నాగమణి పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ధర్మారం గ్రామంలోని డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి నాగమణి సందర్శించారు. రైతులకు వరి పంట కోసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంట కోసిన తర్వాత ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు ప్రకారం శుభ్రపరిచాలన్నారు. తేమ శాతం 17కన్న తక్కువ ఉన్నప్పుడు మాత్రమే తూకం వేయాలని సెంటర్ సిబ్బందికి తెలిపారు.

## నకిలీ సిమెంట్ బస్తాలుతో పైకప్పు బంగ్లా

**-పగుళ్లతో నీళ్లు కారుతున్న వైనం**

**-ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకోపో**

**అంటున్న సిమెంట్ షాపు యజమాని**

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం మద్దునూర్ గ్రామంలో గర్వందుల మల్లయ్య భవన నిర్మాణం కొరకు అదే గ్రామంలో ఉన్న సిమెంట్ షాపులో 60 అంబుజ సిమెంట్ బత్తాలు ఆర్డర్ ఇయ్యగా వెల్గటూర్ మహేశ్వరి సిమెంట్ గోదాం నుండి ఎటువంటి బిల్లు ఇవ్వకుండా సిమెంట్ పంపించడం జరిగింది. సిమెంట్ రాగానే వెంటనే రెండు రూములకు పైకప్పు స్లాబ్ పోయడం జరిగింది. మరుసటి రోజు నుండి కొంచెం కొంచెం పగులుకుంటూ వస్తుంది స్లాబ్‌కు వాటర్ కొడతా ఉంటే కిందికి రూమ్‌లోకి నీళ్లు కారుతున్నాయని విషయాన్ని షాపు యజమానికి చెప్పగా సరే నేను పరిష్కారం చెప్తాను పోలీసులకు చెప్పకు అన్నారు. నెల రోజులుగా షాపు చుట్టూ తిప్పుతున్నాడు. ఇప్పుడేమో ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటున్నాడని మల్లయ్య వాపోతున్నాడు.

# బీర్‌పూర్ నరసింహస్వామి దేవస్థానం ఎండో కమిటీ నిర్ణయించేది ఎప్పుడు...?

**-జాతర సమయంలో తాత్కాలిక కమిటీ..**

**-ఇప్పటి వరకు ఫైనల్ కానీ దేవస్థానం ఎండోమెంట్ కమిటీ**

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మినరసింహస్వామి ఎండోమెంట్ కమిటీ ఇప్పటి వరకు నిర్ణయించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని బీర్‌పూర్ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలో జాతర టైంలో ప్రతిసారి రెండు సంవత్సరాల కోసం ఎండోమెంట్ టీంను నిర్ణయించి గుడికి సంబంధించిన బాధ్యతలు చూసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. కానీ ఈ సంవత్సరం జాతర వరకు తాత్కాలిక ఎండోమెంట్ టీంను నిర్ణయించి తర్వాత ఆ టీంను రద్దు శాశ్వతంగా ఉండేటీంను జాతర తర్వాత ఎండోమెంట్ కమిటీ అనేది ఇంత వరకు ఏర్పడకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జాతరకు ముందు ఎండోమెంట్ కమిటీ ఏర్పడినప్పటికీ అది తాత్కాలిక ఉండటంతో దానిని రద్దుచేసి మరొక నూతన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు కానీ ఇంత వరకు నూతన కమిటీ ఏర్పడకపోవడం ఏర్పాటు పనులకు ఆటంకం ఏర్పడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. దేవస్థానం నూతన డైరెక్టర్లుగా చైర్మన్‌గా ఎవరిని నిర్ణయించారని ఎవరు ఉంటారని పాతవారు ఉంటారా మరి కొత్త కమిటీ ఏర్పడుతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ ఎవరు...?

దేవస్థానం నూతన చైర్మన్ ఎవరని ప్రజలు ఒకరినొకరు చర్చించుకుంటూ ప్రశ్నించుకుంటున్నారు. ఎండోమెంట్ విషయంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తులను చైర్మన్లుగా నియమించడం ఆనవాయితీగా వస్తుంది కానీ ఇప్పుడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో జగిత్యాల జిల్లాలో బీర్‌పూర్ మండలంలో రెండు వర్గాలు ఉండడం వలన ఎవరికి వారు వారికి నచ్చిన వర్గం నుండి చైర్మన్ కావాలని కోరుకోవడం వలన వారికి నచ్చిన వారిపేర్లు వారి నాయకునికి పంపించారని ఇందులో నుండి ఎవరు చైర్మన్లుగా అవుతారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొత్త పాలకవర్గం వారు ఉంటారా కొత్తవారు ఉంటారా అని ప్రజలు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. మండలంలో కాంగ్రెస్ నాయకులు వర్గాలుగా విడిపోవడం ద్వారా తమ వారిని చైర్మన్ చేయాలని ఒకరికి ఒకరు పోటీ పడుతున్నారు. రెండు వర్గాలు ఉండడంతో ఎవరికి వారు దేవస్థానం ఎండోమెంట్ విషయంలోనూ ఎవరికి నచ్చిన వారి పేరుతో వారి లిస్టు పంపించారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో డైరెక్టర్ల కోసం చైర్మన్ కోసం నాయకులు తమ అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం తమ వర్గ బలాన్ని చూపెట్టుకోవడం కోసం తాపత్రాయపడుతూ తమకు నచ్చిన వారి పేరుతో లిస్టులు పంపించారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### అపరిశుభ్రతకు నిలయంగా దేవస్థానం గుట్ట కింది పరిసరాలు.....

ఒకవైపు ఎండోమెంట్ పూర్తి కాకుండా ఆలయ అధికారులపైన దేవస్థానం పరిపాలన నడుస్తుండడంతో ఆలయ అభివృద్ధి అంతంత మాత్రానా ఉంటుందని దేవస్థానం పరిసరాలు అపరిశుభ్రంకి నిలయంగా మారుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. దేవస్థానం కింది పరిసరాల్లో కళ్యాణ మండపం వద్ద ఇతర వంటశాల గృహాల దగ్గర ప్రతిరోజు చాలామంది వంట చేసుకోవడానికి వస్తూ ఉంటారు కానీ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వలన దేవస్థానానికి వచ్చే యాత్రికులు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఎండోమెంట్ టీం లేకపోవడంతో పరిసరాలు పరిశుభ్రంగా లేవని ఎవరిని అడగాలో తెలియడం లేదని, సాధ్యమైనంత తొందరగా దేవస్థానం ఎండోమెంట్ అధికారులను నియమించి దేవస్థానం అభివృద్ధికి పరిసరాల పరిశుభ్రతకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారుల పైన అందరిపైన ఉందని బీర్‌పూర్ మండల ప్రజలు పేర్కొంటున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పనులు త్వరగా పూర్తిచేసి మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో బీట్‌బజార్‌లో గల వెజ్ అండ్ నాన్‌వెజ్ ఇంటిగ్రేట్ మార్కెట్‌ను గురువారం పరిశీలించి, త్వరితగతిన మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, కమీషనర్ చిరంజీవి, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, ఎఈలు చరణ్, చిక్కుల భూమయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు యువజన సంఘం సోషల్ మీడియా కన్వీనర్ నియామకం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని మున్నూరుకాపు యువజన సంఘం సోషల్ మీడియా కన్వీనర్‌గా బీర్‌పూర్ గ్రామానికి చెందిన సైండ్ల మధుకిరణ్ పటేల్‌ను మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్‌పటేల్, ఉపాధ్యాక్షులు గురునాథం నరేష్‌పటేల్, చీర్నేని సందీప్‌పటేల్, ప్రధాన కార్యదర్శి మసర్తి శేఖర్‌పటేల్, కోశాధికారి చీర్నేని మహేష్‌పటేల్, కార్యదర్శులు తాటి నాగరాజు, ముత్తినేని సుభాష్‌పటేల్, మండల కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా మధుకిరణ్ పటేల్ మాట్లాడుతూ మున్నూరుకాపుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ నియామకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రవేశ ఫలితాల్లో ప్రతిభ చాటిన అట్ల శ్రీనివాస్ రెడ్డి

**-జాతీయస్థాయిలో 11వ ర్యాంకు సాధించిన అట్ల**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రత్యేక విద్య మేధోపరమైన, అభివృద్ధి వైకల్యాలు ప్రవేశ ఫలితాల్లో డాక్టర్ అట్ల శ్రీనివాస్‌రెడ్డి జాతీయస్థాయి జనరల్ మెరిట్ 11 ర్యాంకుతో ప్రతిభను చాటారు. రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన నేతాజీ సుభాష్ ఓపెన్ ప్రభుత్వ యూనివర్సిటీ కలకత్తా మాస్టర్ ఆఫ్ ఎడ్యూకేషన్ ప్రత్యేక విద్య మేధోపరమైన, అభివృద్ధి వైకల్యాలు జాతీయస్థాయి ప్రవేశ ఫలితాలను గురువారం విడుదల చేశారు. ఈ ప్రవేశ ఫలితాల్లో తెలంగాణకు చెందిన ప్రముఖ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ డాక్టర్. అట్ల శ్రీనివాస్ రెడ్డి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా అట్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దూర విద్యా విధానంలో మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రత్యేక విద్య మేధోపరమైన, అభివృద్ధి వైకల్యాలు కోర్సును రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన ఏకైక యూనివర్సిటీ నేతాజీ సుభాష్ ఓపెన్ యూనివర్సిటీ అని అన్నారు. మొత్తం 30 సీట్ల భర్తీకి గాను 1:2 విధానంలో 57 మందికి తేది 11 నవంబర్ 2024 సోమవారం రోజున యూనివర్సిటీ యందు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అట్ల శ్రీనివాస్‌రెడ్డిని సైకాలజిస్ట్ దేదీప్య, సొరుపాక ఐలయ్య, భాస్కర్, వుల్లోజు రమేష్, తదితరులు అభినందించారు.

# ధర్మపురి మండల విద్యాధికారిగా సీతాలక్ష్మి నియామకం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల ఎంఈవోగా సంద్యంబట్ల సీతాలక్ష్మిని నియమించినట్లు విద్యాశాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీతాలక్ష్మి మండలంలోని దోనూర్‌లో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాద్యాయురాలుగా విదులు నిర్వహిస్తున్నారు. ఒకటి లేదా రెండు రోజుల్లో ఆమె తన బాద్యతలు స్వీకరించనున్నారు.

# జగిత్యాల వార్త



# మొక్కలు నాటిన యూత్ సభ్యులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :




గొల్లపల్లి మండలంలోని దట్నూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మపేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ అమ్మపేరు మీద చెట్టునాటడం చాలా సంతోషమని అమ్మ మనల్ని జీవితాంతం ఎలా రక్షిస్తుందో అలాగే చెట్టుకూడా పర్యావరణాన్ని రక్షిస్తూ మానవ జీవన మనుగడకు ఎంతో ఉపయోగపడుతుందని స్వచ్ఛమైన గాలిని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.అనిత, ఉపాద్యాయులు హరికృష్ణ, అన్వర్, తిరుపతి, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించినఎమ్మెల్యే

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు కరెంటు త్రాగునీరు డ్రైనేజీ సెప్టిక్ ట్యాంక్‌ల నిర్మాణం కోసం ఇటీవల 80 లక్షలు నిధులు మంజూరు కాగా డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి మౌలిక సదుపాయాలు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట డిఈ మిలింద్, ఎఈ రాజమల్లయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల క్రికెట్ ఎంపిక పోటీలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎస్‌కెయన్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం ఉమ్మడి జిల్లాస్థాయి పాఠశాలల అండర్ 17 బాలికల క్రికెట్ సెలెక్షన్స్ నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి బి.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందులో కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల విద్యార్థినిలు పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మిరాం నాయక్ తెలిపారు. ఈ పోటీలను డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ ప్రారంభించారు. ఈపోటీల నిర్వహణలో పేట అధ్యక్షులు విశ్వ ప్రసాద్, కార్యదర్శి అశోక్, పిడిలు భాస్కర్, అప్సర్, కృష్ణప్రసాద్, అజయ్, దేవిడ్సన్‌లు పాల్గొన్నారు.

# చెరువులు కుంటలపై కడుతున్న శిస్తును ప్రభుత్వం మాఫీ చేయాలి

మల్లాపూర్, ప్రభాతవార్త:



ప్రతి సంవత్సరం చెరువులు మరియు కుంటలపై మత్స్య సహకార సంఘాలు కడుతున్న తహసీల్ శిస్తును 2024 25 సంవత్సరానికి మాఫీ చేయాలని మత్స్య సహకార సంఘాల జిల్లా డైరెక్టర్ తోకల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని మొగిలిపేట గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన గంగపుత్రుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం 100 శాతం చేప పిల్లలు జూన్, జూలై నెల చివరి నాటికి చెరువులలో వదిలేవారని దానివల్ల వేసవి కాలం వచ్చేనాటికి చేపలు పెరిగి మంచి దిగుబడి వచ్చేదని , కానీ నేటి ప్రభుత్వం 100 శాతం వచ్చే ఉచిత చేప పిల్లల సంఖ్యను ఎంతో కొంత పెంచాల్సింది పోయి దానికి బదులుగా వాటి సంఖ్యను తగ్గించి కేవలం 50 శాతం మాత్రమే పిల్లలను వదలడం అదికూడా నవంబర్ నెలలో చెరువులు , కుంటలలో వదలడం వల్ల వేసవి కాలం వచ్చే సమయానికి చేపలు పెరగక ఆర్థికంగా మేము నష్టపోయే అవకాశం ఉంది కాబట్టి ఈ సంవత్సరం తహసీల్ శిస్తును మాఫీ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి సమావేశంలో గంగపుత్ర సంఘం సభ్యులు తోకల శివకుమార్, దుబాక రాము, బొల్లి నర్సయ్య, తోకల గణేష్, గడ్డం రమేష్, దుబాక గణేష్, బొల్లి భాస్కర్, మాణిక్యం, తోకల భూమయ్య, దుబాక అశోక్, గడ్డం శ్రీనివాస్, తోకల శ్రీధర్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ఎస్సై సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇటీవలే జరిగిన జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, రాపోలు సుదర్శన్ మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో నిర్వహించినా బ్లాక్ బెల్ట్ పరీక్షలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ఎ.విశ్వాంత్ జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ సాధించాడు. కాగా స్థానిక ఎస్.ఐ అనిల్ గురువారం కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఎస్.ఐ అనిల్ జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, విద్యార్థి తండ్రి వెంకటేష్ లు శాలువా కప్పి సన్మానించారు. కరాటే ను ఉద్దేశించి ఎస్.ఐ అనిల్ మాట్లాడుతూ మన ఇబ్రహీంపట్నంలో ఇలాంటి కరాటే ఆత్మరక్షణ విద్యలు సీనియర్ కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు నేర్పించడం ఎంతో గర్వకారణం, చదువుతో పాటు ఇలాంటి కరాటే విద్యలు విద్యార్థులు నేర్చుకోవడం ద్వారా వారి భవిష్యత్తులో స్పోర్ట్స్ పరంగా చాలా లాభాలున్నాయని, వారి ఆత్మరక్షణకు, శారీరికంగా, మానసికంగాను ఎంతో తోడ్పడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, వెంకటేష్, కరాటే మాస్టర్ విశ్వ తేజ తదితరులు పాల్గొన్నారు..

## చనిపోయిన హోంగార్డ్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించిన పలు కారణాలతో చనిపోయిన హోంగార్డ్స్ బి.శ్యాం కుమార్, బి.వెంకటేశం, కె.నగేష్, ఎం.ఏ.ఫిరోజ్ ఖాన్‌లకు తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ నిధి నుంచి ఒక్కొక్కరికి 15వేల రూపాయల చొప్పున మంజూరైన చెక్కులను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తన కార్యాలయంలో గురువారం హోంగార్డ్స్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, హోంగార్డ్స్ ఆర్ఐ మల్లేశం తదితరులున్నారు.

## ఎఫ్ఎల్ఎన్ అమ్ములు తీరుపై పాఠశాలల సందర్శన

ప్రభాత వార్త ఎలిగేడు



ఎలిగేడు మండలంలోని పాఠశాలలలో అమలు అవుతున్న ఎఫ్ ఎల్ ఎన్ విద్యా ప్రమాణాలపై గురువారం ఎంపీపీ ఎస్ నర్సాపూర్ దూళికట్ట పాఠశాలలను కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్రావు జిల్లా రిసోర్స్ పర్సన్ సంపత్ రెడ్డిలు సందర్శించారు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు తీసుకుంటున్న తీరుపై అడిగి తెలుసుకున్నారు పాఠ్యాంశ బోధన తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాలలో జరుగుతున్న బెస్ట్ ప్రాక్టీసెస్ నోట్ చేసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు వీరి వెంట సి ఆర్ పి లక్ష్మీనారాయణ ఉన్నారు

## గోల్డ్ మెడల్ సాధించిన అక్షయ,శ్రీనిత్యాలకు అభినందనలు

ఓదెల ప్రభాత వార్త .

కరీంనగర్ లో బుధవారం ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన బాక్సింగ్



అండర్ 17 ఓదెల మోడల్ స్కూల్ నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఏ అక్షయ మరియు శ్రీ నిత్య గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలకు ఎంపిక కావడంతో ఓదెల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఉగ్గె కుమార్ లు వారితోపాటు టీచర్లు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇకముందు కూడా విద్యార్థు లు అన్ని రకాల పోటీలలో పాల్గొనాలని అందుకు స్కూల్ తరుపున సహాయ సహకారాలు ఉంటాయాని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అలాగే టీచర్స్ విద్యార్థులు తెలిపారు

## విహెచ్‌పి మానవసేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీకమాసం నదీస్నానాలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

కార్తీకమాసం సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మానవసేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మపురిలో నదీస్నానాలు,దర్శనాలు అనంతరం టిటిడి కళ్యాణ మండపంలో అల్పాహారం,గాయత్రీ హోమం,కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.అనంతరం భోజనాలతో కార్యక్రమం సమాప్తం అయ్యింది. దనవాసి కళ్యాణ పరిషత్ రామచంద్రయ్య,విశ్వహిందూ పరిషత్,తదక్షిణ కేంద్ర సంఘటన కార్యదర్శి ఆకారపు కేశవరాజు,గౌడ జనార్ధన్,సంగి నర్సయ్య,నరహరి,లక్ష్మణ్,బోయిని పద్మాకర్,ఎసిఎస్ రాజు,అశోక్‌రావు,తవుటు రాంచంద్రం,వేముల సంతోష్,రోజు సంతోష్, రాచకొండ శ్రీరాములు,సంపూర్ణ బలి,మానవ మహేష్,భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి మండలంలోని సత్తక్కపల్లె, మేడిపల్లి గ్రామాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు.కొనుగోళ్లలో జాప్యం చేయవద్దని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు వర్ష కొండ విద్యార్థులు ఎంపిక

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



నెల ఐదున కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జోనల్ లెవెల్ 14 సంవత్సరాల బాలబాలికల సెలక్షన్స్ ట్రాయల్స్ లో ఎన్ సాయి కుమార్, ఏం గాయత్రి, ఆర్ నేహా, 8వ తరగతి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు బి రాజేందర్ తెలిపారు, ఈ పోటీలు ఈనెల 8 నుండి 10 వరకు హుస్నాబాద్ మండలం సిద్దిపేట జిల్లాలో జరుగును, విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడల వల్ల పిల్లలకు మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యం, నాయకత్వ లక్షణాలు పెంచుకోవచ్చు అని సూచించారు. పాఠశాల పిడి జె అశోక్ ను ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల నుండి ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు,మాజీ ఎంపీటీసీ పొనకంటి వెంకట్, మాజీ సర్పంచ్ శ్యామల తుకారాం, మంగిలి పల్లి లక్ష్మణ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆవుల లావణ్య, కమిటీ సభ్యులు గ్రామస్తులు అభినందించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్, ఫకీర్ కొండాపూర్, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలనీ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి. మండల ప్రత్యేక అధికారి రఘువరన్, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, కిషన్ సెల్ మండల అధ్యక్షులు క్యాతం తిరుపతిరెడ్డి, యూత్ నాయకులు కాస సంజీవ్, తిప్పిరి అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగాం గంగాధర్, కాస ప్రశాంత్, ఏపీఎం శంకర్, రెబ్బటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నార

# ఆయిల్ పామ్‌తో అధిక ఆదాయం

**- ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కే ఆర్ లత**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్నదాతలు ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి చూపడం జరుగుతుందని ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి లత గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కకు అయ్యే ఖర్చు రూ.193/ ఇందులో రైతు ఒక్క మొక్కకు రూ.20/ చెల్లిస్తే ,మిగిలిన మొత్తం ఉద్యానవనశాఖ సబ్సిడీ అందిస్తుందన్నారు. చతురాస్రాకార పద్ధతి లో 9శ్రీ9 మీటర్ల దూరం లో ఎకరానికి 50 మొక్కలు నాటు కోవాలని తెలిపారు. ప్రి యునిక్ కంపెనీ ద్వారా మొక్కలు అందించి, రాయితీపై డ్రిప్ పరికరాలను ఉద్యానవనశాఖ సరఫరా చేస్తుంది అన్నారు. ఆయిల్ పామ్ సాగు లో మొదటి సం. లో అంతర పంటలు పప్పు ధాన్యాలు, కురగాయలు, పసుగ్రాసం, పండ్ల మొక్కులు ఆరటి, బొప్పాయి మరియు మునగ మొదలయినవి వేసుకోవాలి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు మరియు అంతర పంటల నిర్వహణ ఖర్చు కొరకు ఎకరానికి సంవత్సరానికి రూ. 4200/ చొప్పున 4 సంవత్సరాలు అందజేయడం జరుగుతుం దన్నారు. సంవత్సరానికి ఎకరానికి సుమారు 10 నుంచి 12 టన్నుల దిగుబడి వస్తుంది అని తెలిపారు. పంట గెలలను ప్రీ యునిక్ కంపెనీ వారు కొనుగోలు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.ఖర్చులు పోను రైతుకు ఎకరానికి రూ.1.50 లక్షల ఆదాయం వస్తుంది తెలిపారు. పంట కొనుగోలు చేసిన వారం రోజులలో రైతు బ్యాంకు ఖాతా కు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలికంగా రైతులకు ఆదాయం తెచ్చే పంట ఆయిల్ ఫామ్ అని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 687 మంది రైతులు 2100 ఎకరాల లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. 202425 సం కు జిల్లా కు 1500 ఎకరాల లక్ష్యం నిర్దేశించుకోవడం జరిగింది అన్నారు.ఆయిల్ పామ్ సాగు కు రైతులు సాగు వివరాలను పేర్కొంటూ ఉద్యానవన శాఖకు దరఖాస్తుచేసుకోవాలి అన్నారు . మొక్కకు రూ 20/ చొప్పున డి హెచ్ ఎస్ ఓ రాజన్న సిరిసిల్ల పేరు పై డి.డి. తీసుకోవాలన్నారు ప్రియునిక్ కంపనీ నర్సరీ నుండి 12 నెలల వయసు ఆయిల్పామ్ మొక్కలు అందజేయడం జరుగుతుందన్నారు.

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**- సిరిసిల్ల జిల్లాలో లక్షా 90 వేల 626 ఇండ్లు గుర్తింపు**

**- సర్వే నిర్వహణకు 1488 ఎన్యుమరేటర్,160 మంది సూపర్వైజర్ నియామకం**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త

జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్లకు, సంబంధిత అధికారులకు శిక్షణ నిర్వహించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల సామాజిక, ఆర్థిక , విద్య, ఉపాధి రాజకీయ , కుల సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సమగ్ర సర్వేలో భాగంగా 100 హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు . రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 1 లక్షా 90 వేల 626 ఇండ్లు , 1468 ఎన్యుమరేషన్ బ్లాక్ లలో ఉన్నాయని గుర్తించడం జరిగిందని, ప్రతి 150 ఇండ్ల సర్వేకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున కొంతమంది రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 1488 ఎన్యుమరేటర్లు , 160 మంది సూపర్వైజర్లను నియమించామని తెలిపారు.



ప్రతి మండలంలోని సూపర్వై జర్లు , ఎన్యుమరేటర్లకు సర్వే నిర్వహణ వివరాల సేకరణ ఆన్ లైన్ లో డాటా ఎంట్రీ తదితర అంశాలపై తహసిల్దారులు మం డల ప్రత్యేక అధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు, గ్రౌండ్ లెవెల్ లో సిబ్బందికి ఎటువంటి అనుమానాలు రాకుండా పకడ్బందీగా శిక్షణ అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 9 నుంచి ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన ఈబి బ్లాగ్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ నిర్దేశించిన ఫార్మాట్ ప్రకారం వివరాలు పక్కాగా సేకరించాలని అదనపు కలెక్టర్సూ చించారు. 15 రోజుల వ్యవధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రజలకు తెలియజేయాలని, సర్వే సమయంలో ప్రజలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ , పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి రోజు నిర్వహించే సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఎన్యుమరేటర్ మండల స్థాయిలో తాసిల్దార్ కార్యాలయంలో అప్పగించాలని, ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం కోసం అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. అవసరమైన మేర కంప్యూటర్ సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు జరిగే సర్వే వివరాలను ఎంపీడీవో ఆధ్వర్యంలో సేకరించి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని అన్నారు. ఆన్ లైన్ లో సర్వే డేటా ఎంట్రీ పర్యవేక్షణకు నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో సిబ్బందితో బృందం ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సి.పి.ఓ. శ్రీనివాస చారి మండల ప్రత్యేక అధికారులు డి.ఎల్.ఎం.టి లు, సూపర్వైజర్లు ఎంపీడీవోలు తాసిల్దార్లు సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవా ర్త

మాదకద్రవ్యాలను,గంజాయి వంటి పదార్థాలను కనిపెట్టే నాట్కోటిక్ డాగ్స్ స్క్వాడ్ చే తనిఖీలుఅనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.సరైన పత్రాలు లేని 76 ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో, రెండు కార్లు స్వాధీనం:సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి. శాంతి భద్రతల పరిరక్షణయే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుంది అని అందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్., గారి ఆదేశానుసారం ఈ రోజు సాయంత్రం తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేదిళి నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి, సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్స్ లేని 76 ద్విచక్ర వాహనాలు ,ఒక ఆటో, రరెండు కార్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సబంధించిన వాహన దారులకు సరైన పత్రలు చూపించి వాహనాలు తీసుకవెల్లచని డిఎస్పీ గారు తెలిపారు.అనంతరం డిఎస్పీ గారు మట్లాడుతు... ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు,లేదా డయల్ 100 కాల్ కు చేసి సమాచారం అందించాలని వెంటనే చర్యలు చేపడతాం అన్నారు.అదేవిధంగా



మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలల చే విస్తృత తనిఖీలు నిర్వహించారు.గ్రామాల్లో,కాలనిలల్లో యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయి,గుడుంబా తయారీకి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి అందించాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుం దని, భద్రతా పరమైన అంశాలల్లో,నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ శమొగిలి, ఎస్.ఐ రామ్మోహన్, శ్రీకాంత్,గణేష్,ఆర్.ఎస్.ఐ దిలీప్,పోలీస్ సిబ్బంది , డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాన్ని పట్టు వస్త్రం పై నేసిన నేత కార్మికుడు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల కేంద్రంలోని నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పట్టు వస్త్రం పై నేసి మరొ అద్భుతాన్ని ఆవిష్కరించాడు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గత ఐదు రోజులుగా శ్రమించి సీఎం చిత్రపటం తయారు చేయడం జరిగింది అన్నారు. గతంలో వెల్ది హరిప్రసాద్ ప్రముఖుల చిత్రాలను నేసి ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించాడు. పట్టు వస్త్రంపై సీఎం చిత్రాన్ని నేసిన పట్టు వస్త్రాన్ని నాయకులుఅవకాశం వస్తే అందజేస్తానని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ సభ్యుడిగా మోతె రాజిరెడ్డి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త



తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఆడ్ హాక్ కమిటీ సభ్యునిగా మోతే రెడ్డి నియమించినట్లు రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మోతే రాజిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఆడ్ హాక్ కమిటీ సభ్యునిగా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ 202426 సంవత్సర సభ్యత్వం నియోజకవర్గంలో అధిక సంఖ్యలో చేపించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# ప్రభుత్వ పక్కా భవనాలు ఎక్కడ.. పైసలు ఎటుపోయే

**-బిజెపి రాష్ట్ర నాయకులు మంచే రాజేష్**

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గత 9 సంవత్సరాలుగా పక్కా భవనాలు మాటలతోనే రోజులు గడిపేస్తున్నారు.ప్రభుత్వ పక్క భవనాలు ఎక్కడ అని బిజెపి నాయకులు మంచే రాజేష్ ప్రశ్నించారు.గత ప్రభుత్వం అక్కడ నిర్మించాలా ఇక్కడ నిర్మించాలని కలాపనలతో గడిపేసింది.ఈ ప్రభుత్వంలోనైన నిర్మిస్తరేమోనని ప్రజలు ఆశ పడుతున్నారు కానీ ఇంకా నిర్మించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అప్పుడేమో కాంట్రాక్టర్ సమయం మించిపోతున్నది అంటూ చెప్పినట్టుగా తెలుస్తోంది కానీ ఇప్పుడు జరిగేతంతు చూస్తుంటే పలు అనుమానాలను దారి తీస్తోందని అసలు భవనాలు అయితాయా కావా అని ప్రజల్లో అనుమానం మొదలైందని అన్నారు.పక్కా భవనాలు నిర్మాణాలు చేపట్టకపోతే బిజెపి పార్టీ ప్రజల పక్షాన నిలబడి మరింత వృద్దుతంగా పోరాడుతామని అన్నారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మెడమెని శ్రీధర్,ప్రధాన కార్యదర్శి అనిల్,ఉపాద్యాక్షులు మందపల్లి శ్రీనివాస్,భారతపు గంగాధర్,జంగా రమేష్,పేరుక తిరుపతి,దావనపెల్లి పోషరాజు,సతీష్,బుర్ర రాకేష్,కప్పల నరేష్,బొడ్డు నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు.. దళిత బంధు, సన్నవడ్లకు బోనస్ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- ఎమ్మెల్యే భూ కబ్జాల బాగోతం ఒక్కొక్కటిగా బయటికి తీస్తాం..**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యలకు ప్రజా ప్రభుత్వంలో పరిష్కారం జరుగుతున్నదని, గత కొన్ని రోజులుగా హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తీవ్రంగా ఖండించారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొట్టమొదటిసారిగా తెలంగాణలో రాహుల్‌గాంధీ సూచనల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో సమగ్ర కులగణన చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరు తమ వివరాలను అధికారులకు తెలుపాలని ప్రణవ్‌బాబు విజ్ఞప్తి చేసారు. రెండేళ్లుగా ఎమ్మెల్సీగా ఉండి, ప్రభుత్వ విప్‌గా ఉండి దళితులను మోసం చేసిన వ్యక్తి కౌశిక్‌రెడ్డి అని, ఇప్పుడు టెంట్ వేసుకుని కూర్చోవడం.. చంపినోటే సంతాపం తెలిపినట్టుగా ఉందని ఆయన అన్నారు. కౌశిక్‌రెడ్డి మాటలు వింటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టు ఉంటుందన్నారు. హుజురాబాద్ అభివృద్ధిపై మేము దృష్టిసారిస్తే, ఒక్క రూపాయి కూడా పనిచేయకుండా ఎమె ్మల్యే కౌశిక్‌రెడ్డి కబ్జాలకు వత్తాసుపాడుతూ, రాజకీయ పబ్బం గడుపుతున్నారని ప్రణవ్ ఎద్దేవ చేసారు. కౌశిక్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దని, దళితుల అభ్యున్నతి కోసం ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, త్వరలో రెండోవ విడుత దళితబంధు అందజేస్తామని, మునుపటిలాగా దళారి వ్యవస్థ లేకుండా చూస్తామని, ఇప్పటికే ఈ విషయానికి సంబంధించి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు సంబంధించి అన్ని వివరాలు సమర్పించామని ఆయన అన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని, చెప్పిన మాట ప్రకారం రైతులకు సన్నవడ్లకు కి ్వంటాకు 500 బోనస్ ఖచ్చితంగా అందజేస్తామని ఆయన తెలిపారు. కొనుగోలుపై మంత్రులు, కలెక్టర్, నేను సమీక్ష జరిపామని, కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని అన్నారు. రుణమాఫీ విషయంలో ఇప్పటికే రెండు లక్షల వరకు మాఫీ అయ్యాయని, సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని, ఇప్పుడు దాన్ని సరిదిద్దుకుంటున్నామని ప్రణవ్ పేర్కొన్నారు. ఈ సారి వర్షాల కొంత ఆలస్యంగా పడడం వల్ల చెరువులో చేపలు కలపడం ఆలస్యం అయిందని, అయిన ఇప్పటి వరకు 50 శాతం పూర్తి చేసామని ప్రణవ్ అన్నారు. ప్రభుత్వ కార్యక్రమానికి, పార్టీ కార్యక్రమానికి తేడ తేలవని, అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి హుజురాబాద్‌లో రొయ్యపిల్లలను ఎక్కడ కలిపారో చూపించాలని కాం గ్రెస్ నేత ప్రణవ్ డిమాండ్ చేసారు. తన సొంత మండలమైన వీణవంకలో సాక్షాత్తు ఎమ్మెల్యే, అతని అనుచరుడు భూకబ్జాలకు పాల్పడ్డాడని ప్రణవ్ పేర్కొన్నారు. అమెరికాలో ఉంటున్న శివప్రియ భూమి అక్రమణ చేసి తద్వారా సంబందిత తహసిల్దార్‌ను ఒత్తిడి చేసి సంతకాలు ఫోర్జరి చేసి, ఆ భూమిని దొంగ రిజిస్ట్రేషన్ చేపించుకున్నారని, ఇది నిజం కాదా..? చెప్పాలన్నారు. వీణవంక మండల రెవెన్యూ అధికారి, దరణీ అపరేటర్ సస్పెండ్ అయ్యారని, దీనికి సమాధానం చెప్పాలని, ఒక్కొక్కటిగా హుజురాబాద్‌లో కౌశిక్‌రెడ్డి చేసిన భూదందాలు బయటకు తీస్తామని ప్రణవ్ స్పష్టం చేసారు. ఏళ్ల తరబడి పరిష్కారం కానీ సమస ్యలను పరిష్కారిస్తున్నామని, అందుకు ఉదాహరణ హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ అడగగానే ఎంత కష్టమైన 10లక్షల రూపాయలతో వాకర్స్ ట్రాక్, పాఠశాల మైదానానికి గేట్ అమలుకు ఉత్తర్వులు మంజూరు అయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా పారదర్శకత పాటిస్తామని తెలిపారు. మళ్లి కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదిలేదన్నారు. హుజురాబాద్‌లో అంగుళం కూడా నడవకుండా అడుగు అడుగుకు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పారపు సంపత్, దేశిని కోటి, సొల్లు బాబు, మొలుగూరి సదయ్య, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పుల్లూరి సదానందం, గూడెపు సారంగపాణి, బొంగోని వీరన్న, ఇమ్రాన్, సుంకరి రమేష్, ఎర్రం సతీష్‌రెడ్డి, పర్శురాం, రవి, మల్లేష్, రామారావులతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

# ధాన్యం కోనుగోలును వేగవంతం చేయాలి

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**



**పెగడపల్లి- ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యం కోనుగోలును వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను అదేశించారు. దేవికొండలో సహకారం సంఘం అధ్వర్యంలో నిర్వహించే కోనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. సెర్ప్, సహకార అధ్వర్యంలో నిర్వహించే రాములపల్లి, నంచర్ల, రాంనగర్ ధాన్యం కోనుగోలు కేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా వసతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నంచర్ల సహకార సంఘం అధ్యక్షులు మం త్రి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు నామ సురేంధర్ రావు, తహసీల్దార్ రవీంధర్, ఎపీయం సమత, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పోలీసు సేవలపై మరింత నమ్మకం

**- శాంతి భద్రతల పరిరక్షణ ప్రథమ లక్ష్యంగా విధులు నిర్వహించాలి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - కొనరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

**కొనరావుపేట, ప్రభాతవార్త:** ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పోలీసు సేవలపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగించేలా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. కొనరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లోని రికార్డ్‌లను తనిఖీ చేసి, సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని, ఫిర్యాదులలో ఎలాంటి జాప్యం లేకుండా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. బ్లూకోల్ట్, పెట్రోకార్ సిబ్బంది, 100 డయల్ కాల్స్‌కు తక్షణం స్పందిస్తూ సంఘటన స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సిసి టీవిల ఏర్పాటుపై దృష్టి సారించి, సిసి కెమరాల ఏర్పాటుకు కృషి చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరుచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలకు చట్టాల మీద, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ ప్రథమ లక్ష్యంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎస్పీ వెంట సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.






**వార్తకు స్పందన**

# సెంటినరీకాలనీలో డిపిఓ పర్యటన



**రామగిరి ప్రభాతవార్త:** ఈనెల 4న వార్త దినపత్రికలో ప్రచురించిన కార్మికులు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను తొలగించండి అనే వార్త కథనానికి అధికారులు స్పందించారు. రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో గత కొంతకాలంగా సింగరేణి కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలపై పన్నూరు తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ వార్త పత్రిక ద్వారా ప్రకటన విడుదల చేశారు. నీటి సమస్య గురించి వార్త దినపత్రికలో కథనం రావడంతో ఎట్టకేలకు ప్రభుత్వ అధికారుల దృష్టికి వెళ్ళింది. వార్త కథనంపై స్పందించిన డిపిఓ వీర బుచ్చయ్య సింగరేణి ఉన్నత అధికారులను పిలిపించుకొని నీటి సమస్యల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు నీటి సమస్యపై ప్రత్యామ్నాయ మార్గ చర్యలు చేపట్టాలని డిపిఓ సింగరేణి అధికారులకు సూచనలు చేశారు. సింగరేణి అధికారులు ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో ఇంతకు ముందు వేసినటువంటి మూడు బోర్లకు మోటర్లు బిగించి వాటి ద్వారా ఫిల్టర్ బెడ్డుకు పంపించి అక్కడి నుండి సెంటినరికాలనీ ప్రాంత ప్రజలకు నీటి సరఫరా చేస్తామని డిపిఓ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, డివైఎస్సి రామకృష్ణ మరియు జియాలజిస్ట్ అధికారులతో పాటు పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ , మాజీ జెడ్పిటిసి గంట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్ధేశిత సమయంలోగామిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వేణు అన్నారు. జిల్లాలో ఖరీఫ్ 2023-24, రబీ 2023-24 సీజన్‌కు సంబంధించి పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీని నవంబర్ 30లోగా పూర్తి చేసేలా పక్కా పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సంబంధిత అధికారులతో పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2023-24, రబీ 2023-24 సీజన్‌కు సంబంధించి బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 30లోగా పూర్తి చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఓటర్ లిస్టుల పై రాజకీయ నాయకులతో ఆర్‌డివో సమీక్ష సమావేశం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** త్వరలో జరగబోయే ఎన్నికల ఓటర్ లిస్టుల పై గురువారం హుజురాబాద్ ఆర్‌డివో రమేష్ బాబు తన కార్యాలయంలో రాజకీయాల పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొత్త ఓటర్ నమోదు 2025 జనవరి వరకు 18 సంవత్సరాలు నిండిన వారు ఈనెల 28 వరకు ఓటు అప్లై చేసుకోవాలని, మార్పులు, చేర్పులు చేసుకోవాలని అన్నారు. జనవరి 6వ తేదిన ఫైనల్ ఓటర్ లిస్టులో పేరు నమోదు చేయబడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, టిడిపి నాయకులు కామిణి రాజేశం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు ప్రజలంతా అండగా ఉండాలి

### కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నిరంగాల్లో రోల్ మోడల్ గా నిలుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నిరంతరం పట్టుదలతో కృషి చేస్తున్నారని చెప్పారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానరు. బీఆర్ఎస్ పాలకులు అప్పుల కుప్పగా మార్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు రైతుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా క్రీడారంగం మరింత మెరుగుపరిచేందుకు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కమ్ముకున్న చీకట్లను పారద్రోలి రాష్ట్రంలో వెలుగులు నింపుతున్న మహనీయుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గత 10 ఏళ్లలో కేవలం 12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసిందని విమర్శించారు. అన్నివర్గాల ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఎనిమిది నెలల కాలంలోనే 22 లక్షల 22,000 మందికి రుణమాఫీ చేశారని తెలిపారు. దీంతో వ్యవసాయాన్ని రైతులు పండుగలా



చేసు కుంటున్నారని చెప్పారు. రైతులు రాజులుగా బతుకుతున్నారని, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషివల్ల సాధ్యమైందని పేర్కొన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ప్రజాసేవలోనే నిమగ్నం కావాలని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథాన ముందుకు తీసుకెళ్లాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వెలిచాల రాజేందర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# కరీంనగర్ ఉజ్వల పార్కుకు వెలిచాల పేరు పెట్టాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నేతల వినతి

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ ఉజ్వల పార్కుకు దివంగత నేత, తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సరిల్లా రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గండి రాజేశ్వరరావు పలువురు నాయకులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్‌లోని ఏ ప్రదేశంలోనైనా విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా జగపతిరావు పనిచేసిన కాలంలో దిగువ మానేర్ డ్యామ్ పక్కన ఒక ఉజ్వల పార్కును ఏర్పాటు చేయించారని చెప్పారు.



అది కరీంనగర్ కే ప్రస్తుతం తలమానికంగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రజలకు పర్యాటకంగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉజ్వల పార్కుకు వెలిచల పేరు పెట్టాలని వినతి పత్రంలో కోరారు.

# బీఆర్ఎస్ పాలనలో దగాపడ్డ ఉద్యమకారులు

### మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వారి త్యాగాలను గుర్తించి గౌరవిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27, 28, తేదీల్లో కరీంనగర్ లోని అమరవీరుల స్థూపం నుంచి వేములవాడ మహాదేవుని ఆలయం వరకు నిర్వహించతలపెట్టిన మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ ను ఆయన గురువారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం తన రాజకీయ అవసరాల కోసం వాడుకొని వదిలేసిందని విమర్శించారు. అన్ని విధాలుగా ఉద్యమకారులను దగా చేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తూ.చ తప్పకుండానెరవేరుస్తుందని, భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మంచి సంకల్పంతో నిర్వహించతలపెట్టిన ఈ పాదయాత్రను విజయవంతం కావాలని



ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న, కంజర్ల రేణుక, భార్గవి , ఫోరం మండలాల అధ్యక్షులు దేవునూరి అంకూస్, గోశెట్టి సంజీవ్, బట్టి చంద్రమోళి, భూమ సదానందం, కే విద్యాసాగర్, తాటిపల్లి శంకర్, నాయకులు మామిడి మొగిలి, చొప్పరి సుధాకర్, తార, మామిడి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పశుగణనను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు టీకాలు, జాతీయ పశుగణన కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను మండల పశు వైద్య అధికారులను ట్రైనీ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో జాతీయ పశుగణన ను సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ముందుగా గంగిపల్లి గ్రామానికి విచ్చేసిన ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ కు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్, పశు వైద్యులు సుస్మితా రెడ్డి, అరవింద రెడ్డి, సిబ్బంది విజయలక్ష్మి, రఫీ, సంధ్య, వెంకటయ్య, కనకయ్య, పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

# కళాభారతి పనులు పరిశీలించిన కలెక్టర్



**కరీంనగర్, ప్రభాత వార్త:** జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కళాభారతి లో చేపడుతున్న మరమ్మతులను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. కళాభారతిలో రూ.11 లక్షలతో స్టేజ్ వాల్, సౌండ్ ప్రూఫ్ ఎకోస్టిక్, రూఫ్ షీట్స్, డ్రెస్సింగ్ రూమ్, సీలింగ్, కుర్చీల మరమ్మతులు, ఎలక్ట్రికల్ వర్క్స్, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నారు. గురువారం కలెక్టర్ ఈ పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈనెల 12 సాయంత్రంలోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్ పాయ్, అదనపు కమిషనర్ సువార్త, మున్సిపల్ ఎస్ఈ రాజ్ కుమార్, డీఈ ఆయూబ్ ఖాన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వార్త ఎఫెక్ట్ ఎస్ఈ ట్రాన్స్ ఫర్

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** గత కొంతకాలంగా వార్త దినపత్రిక అందించిన వరుస కథనాలతో కరీంనగర్ సర్కిల్ ఎన్ పిడిసియల్ ఎస్ఈ గంగాధర్ ను, ఆ శాఖ సిఎండి మంచిర్యాలకు బదిలీ చేశారు. సంవత్సరాల తరబడి కరీంనగర్ సర్కిల్ లో విధులు నిర్వహిస్తున్న ఆయనపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి...ఆయన బదిలితో ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

# ఎన్పిడిసిఎల్ ఎస్ఈగా రమేష్ బాబు



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ గా రమేష్ బాబు, గురువారం బాధ్యతలు స్వీకరించారు... కామారెడ్డి ఎస్ఈ గా పని చేసిన ఆయన కరీంనగర్ సర్కిల్ కి బదిలీపై వచ్చారు...ఇంతకముందు జిల్లాలో ఎస్ఈ గా పని చేసిన గంగాధర్ మంచిర్యాల కు బదిలీ అయ్యారు.

# ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి పరీక్షలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో గురువారం రోజున ప్రణిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కొహెడ సాయి కృష్ణ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ జి దేవి, డాక్టర్ సిహెచ్ దయాకర్‌రావు షుగర్, బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో హుస్నాబాద్ అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాల నర్సింగ్ విభాగం విద్యార్థులు పాల్గొని వైద్య సేవల్ని అందించారు. గ్రామస్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ప్రణిధి ఫౌండేషన్ నిర్వాహకులను గ్రామస్థులు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రణిధి ఫౌండేషన్ సభ్యులు పిల్లి తిరుపతి, బోయిని వంశీకృష్ణ, బోయిని ప్రశాంత్, ఠాగూర్ రాణా ప్రతాప్ సింగ్, కమ్మం నవీన్, ఉమేష్, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు పేరిట దగా చేసిన బిఆర్ఎస్

**- దళిత బంధు పథకాన్ని పాకెట్ మనీ లా వాడుకున్న బిఆర్ఎస్ నాయకులు**

**- టిపిసిసి ఎస్సి సెల్ మాజీ జాయింట కన్వీనర్ దొంత రమేష్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

దళిత బంధు పేరిట దగా చేసింది ముమ్మాటికి బిఆర్ఎస్ నాయకులే అని, దళిత బంధు ఫ్రీజింగ్ చేసి ఆ నిధులను దారి మళ్ళీచింది అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వమే అని టిపిసిసి ఎస్సి సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.... ఈ విషయం అప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి తెలిసి దానిని కప్పిపుచ్చి ఎన్నికలలో లబ్ధి పొందేందుకు తనను గెలిపిస్తేనే రెండో విడత వస్తుందని అని మభ్యపెట్టి ఓట్లు దండుకున్నాడని అన్నారు. పెద్ద ఎత్తున ఉన్న సమస్యలను గాలికి వదిలేసి కేసీఆర్, కేటిఆర్ మెప్పు పొందేందుకు పూటకో మాట మాట్లాడుతూ.... అవాకులు, చెవాకులు పేలుతూ నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ పబ్బం గడుపు కుంటున్నాడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు దళిత బంధు పేరిట భారీ కుంభకోణం చేశారని, ఎవరెంత చేశారో ఎంత దోచుకున్నారో పక్కా ఆధా రాలతో బయటపె



డతామని, దానిపై విచారణ జరిపించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం తప్పకుండా దళితుల పొట్ట కొట్టి డబ్బులు దండుకున్న ప్రతి ఒక్క నాయకుడి బండా రం బయట పెడతామని తెలిపారు. ఎమ్మెల్సీ గా అధికార పార్టీలో ఉన్న నువ్వు అప్పుడు ఎందుకు టెంట్ వేసుకోని సమస్య పరిష్కరించలేదని, ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకు వెళ్ళలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి వొడితల ప్రణవ్ విశేష కృషి చేస్తున్నారని అది జీర్ణించుకోలేని కేసీఆర్, కేటిఆర్ కు బానిసగా మారి నోటి వచ్చినట్లు కౌశిక్ రెడ్డి మొరుగుతున్నాడని అన్నారు.

# సిద్ధయ్య కుటుంబానికి స్వర్గం రవి ఆర్ధిక సాయం

**- పద్మశాలి కుటుంబానికి అండగా నిలిచిన రవి**

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని బిసి కాలనీకి చెందిన చేరాల సిద్ధయ్య కుటుంబానికి హుజురాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు స్వర్గం రవి ఆధ్వర్యంలో పద్మశాలి కులస్థులు ఆర్థిక సాయం అందజేశారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం చేరాల



సిద్ధయ్యది కాగా బ్యాంకులో దాచుకున్న 40 వేల రూపాయలను ఇటీవల డ్రా చేసుకోని ఇంటికి వెళ్తున్న క్రమంలో డబ్బులను దొంగలు కొట్టేశారు. దాచుకున్న డబ్బులు దొంగల పాలవడంతో బాధలో ఉన్న సిద్ధయ్య కుటుంబానికి స్వర్గం రవి ఆర్థిక సాయానికి ముందుకు వచ్చి పద్మశాలి కులస్థులతో గురువారం రూ. 5వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మెండు రాధిక రమేష్, పద్మశాలి పట్టణ కమిటి ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు తుమ్మ శోభన్ బాబు, సభ్యులు కూచన దుర్గా ప్రసాద్, మెండు రాంబాబు, మెండు నరసింహ స్వామి, కోమాకుల శంకర్, రాజు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే అభినందనీయం

**- సర్వేతో ప్రతి ఒక్కరికీ న్యాయం**

**- సర్వేకు ఏ రోజు వస్తారో కుటుంబ సభ్యులకు తెలపాలి**

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సమగ్ర కుటుంబ సర్వేతో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని సర్వేకు ఏ రోజు వస్తారు,ఇంటి యజమానికి తెలిపితే అందరికీ సౌలభ్యంగా ఉంటుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో ఇంటికి స్టిక్కర్లు అతికించి ముందు సమాచారం ఇవ్వడం అభినందనీయమన్నారు.ఏ రోజు సర్వేకు ఇంటికి వస్తారో తెలియని పరిస్థితి నెలకొన్నందున ఒక తేదీని కేటాయిస్తే కుటుంబ యజమాని ఇంటి వద్ద ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు.పౌరులు అందరూ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సర్వే సఫలికృతం అవుతుందని జీవన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.సర్వే దేశానికి రోల్‌మోడల్‌గా ఉంటుందని పేర్కొన్నారు.ఈ సర్వే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి నిర్వహిస్తుండగా కొందరు సమగ్ర సర్వే చేపట్టవద్దని కోర్టులో వేసినప్పటికీ,సుప్రీంకోర్టు



నిబంధన ప్రకారం సర్వే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,కాంగ్రెస్‌నాయకలు బండ శంకర్,పలాస నందం గాజుల రాజేంధర్,ఉప్పల అశోక్, కలపెల్లి దుర్గయ్య,దేవేంధర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్గామ వరిదాన్యం కొనుగోలు ప్రారంభించిన డిడబ్ల్యూవో

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం అంతర్గాంలోని వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి డిడబ్ల్యూవో నరేష్ సందర్శించి కొనుగోళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జగిత్యాల రూరల్ మండలంలో వరికోతలు లేటుగా ప్రారంభమైనందున మాయిచ్చర్ రావట్లేదని తెలిపారు.రైతులందరూ ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.కొనుగోలు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న తమను సంప్రదించాలని తెలిపారు.



# మిస్సింగ్ కేసు నమోదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

గోదావరిఖని విఠల్ నగర్‌కు చెందిన జినేటి అనిత కనిపించడం లేదని ఆమె తల్లి కంచెర్ల రాజేశ్వరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. గత పది సంవత్సరాల క్రితం గుంటూరుపల్లికి చెందిన వ్యక్తితో తన కూతురుకు వివాహం జరిగిందని, గత ఇరవై రోజుల క్రితం అత్తవారి ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయి తిరిగి కూతురు, అల్లుడితో ఇంటికి వచ్చిందని తెలిపారు. ఈ నెల 6న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిందని, ఇప్పటి వరకు తిరిగి రాలేదని, చుట్టూ పక్కల, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదని రాజేశ్వరీ ఇచ్చిన ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712656516 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త.

విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

## హుజూరాబాద్ వార్త



# మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



విద్యార్థులు మత్తుకు, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలని హుజురాబాద్ ఎక్సైజ్ సిఐ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో విద్యార్థులకు మత్తు, మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల మన జీవితాలు పాడవుతాయని అన్నారు. ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ.... క్రమశిక్షణ కలిగి చదువు పట్ల జిజ్ఞాస తో ముందుకు సాగాలని, అంతేగాని దురవల్లవాట్లకు, మత్తుకు బానిసైతే మన జీవితం పాడై పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ముకుంద రెడ్డి, సంతోష్, రాజశేఖర్, స్వాతి రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# శూద్ర హిందీ అనువాద కథల పుస్తక ఆవిష్కరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:




ఉస్మానియా యూనివర్సిటి తెలుగు శాఖ అధిపతి ప్రొఫెసర్ చింతకింది కాశీం అన్నారు. గురువారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రముఖ ఉపాధ్యాయుడు, రచయిత, అనువాదకుడు ఇమ్మడి సంపత్ కుమార్ రచించిన శూద్ర హిందీ అనువాద కథలు పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ రచయిత రచించిన రచనలైన యదార్ధ జీవిత ఇతివృత్తం ఉంటేనే చదివే పాఠకులను ఆకట్టుకుంటుందని అన్నారు. సంపత్ రచించిన హెచ్చరిక కథ రచయిత జీవితమే కావడం విశేషమని అన్నారు. తెలంగాణ నేల మీద ఉండే చైతన్యం ఈ కథ ద్వారా తెలుస్తుందని అన్నారు. అప్పుడున్న సామాజిక వివక్ష పై రచయిత సంపత్ దిక్కార స్వరం తన రచనలో ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. రచయిత, పాత్రికేయులు జేఏసి చైర్మన్ ఆవునూరి సమ్మయ్య మాట్లాడుతూ... విద్యార్ధి దశ నుండే సంపత్ ప్రగతి భావాలతో పెరిగాడని, ఆయనలోని రచయిత సమాజ మార్పు కోసం అక్షర రూపం ఇచ్చాడని అన్నారు. ఈ ఆవిష్కరణ సభలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, న్యాయవాది ముక్కెర రాజు, డిటిఎఫ్ నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, ప్రొఫెసర్ శేఖర్, వేల్పుల రత్నం, భీమోజు సదానందం, ఇమ్మడి బాబు, రహీం, బాబ్జి, రొంటాల బుచ్చయ్య, ఆవాల హరిబాబు, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు గురువారం మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, విండో డైరెక్టర్లు మాడుగూరి సమ్మిరెడ్డి, గూటం సమ్మిరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్ధతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి ప్రభాతవార్త.....

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొం కూర్, కొత్తపల్లి, మూలసాల, బొజ్జన్న పేట, హనుమంతునిపేట, మారేడుగొండ, గుర్రాంపల్లి, ముత్తారం గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు. సన్నవడ్లకు క్వింటాలుకు 500 బోనస్ చెల్లిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని రైతులను కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. రైతుకు అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తలెత్తినా ఫోన్ చెస్తే స్పందిస్తానని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, విండో సిఈఓలు మదన్ మోహన్, సురేష్, డైరెక్టర్లు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఉత్సవాలకు తరలిరావాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

పెద్దపల్లి ప్రభాతవార్త...

ఈనెల 20 న హైదారాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించే కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సేవాదళ్ కార్యకర్తలను పెద్ద సంఖ్యలో శతాబ్ది ఉత్సవాలకు తరలించాలని తెలిపారు. సేవాదళ్ కార్యకర్తలు సమాజహితం కోసం పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సహకరించాలని సూచించారు. సమావేశంలో సేవాదళ్ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర కార్యదర్శి నీలకంఠ వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ పెర్క సంతోష్, రాజ్ కుమార్,



మహేష్, గొట్టె లింగయ్య, ఆకుల స్వామి, ప్రసాద్, స్వామి, తదితరులు పాల్గొన్నవారు.

# పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి అప్పగించిన జూలపల్లి పోలీస్ వారు


జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ సంపత్ అనే వ్యక్తి ఫోన్ పోగొట్టు కోవడంతో జూలపల్లి పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి గురువారం రోజున జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్ ని అందజేశారు. ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఈ అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామ్ చందర్,పోలీస్ కానిస్టేబుల్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భీమా చెక్కుల పంపిణీ

పెద్దపల్లి ప్రభాతవార్త....



ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు భీమా చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ రెడ్డి , కనగర్తి గ్రామానికి చెందిన కుందారపు రాజయ్య విద్యుత్ ప్రమాదంతో మరణించడంతో విద్యుత్ శాఖ ద్వారా ప్రమాద భీమా మంజూరు కావడంతో ఇద్దరికీ 5 లక్షల చొప్పున 10 లక్షల చెక్కు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందించారు . ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతిలో అవగాహన కార్యక్రమాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

స్థానిక ఎన్టిపిసి విశ్వ భారతి హై స్కూల్లో గురువారం భారత స్కౌట్స్, గైడ్స్ 75వ ఫార్మేషన్ డే ను పురస్కరించుకొని వజ్రోత్స వాలు నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 500 మంది స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో ఘనంగా స్వాగతం పలికారు .పతాకావిష్కరణ చేసి ప్రార్థన గీతం ఆలపించారు... ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులు టెంట్లు నిర్మాణం చేయడం, గ్యాడ్జెట్స్ నిర్మించడం , నేర్చుకున్నారు. అలాగే ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పెద్దపెల్లి జిల్లా డీఈఓ. మాధవి ..మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాలతో ప్రతి పిల్లవానిలో క్రమశిక్షణ , సోషల్ అవేర్నెస్ కలుగుతుందని ,దేశానికి సేవ చేసే విధంగా తయారవుతారన్నారు. పాఠశాలలోని విద్యార్థులు అందరిని అభినందిస్తూ చైర్మన్ బంధారపు యాదగిరి ని అభినందిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రామగుండం, పాలకుర్తి , అంతర్గం మండల విద్యాధికారులు , ప్రభుత్వ పాఠశాలల సంఘం, రామగుండం అధ్యక్షులు జనరల్ సెక్రటరీలు కూడా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ సూర్యదేవర జ్యోతి పాల్గొని పిల్లలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం మన పెద్దపెల్లి జిల్లాలో ఇంత ఎక్కువమంది విద్యార్థులతో ఈ ప్రోగ్రామ్ చేయడం ఇదే మొదటిసారి అని డి ఓ గారు చెప్పడం జరిగింది. బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా రావడం పాఠశాల అదృష్టమని హర్షం వ్యక్తం చేశారు.... పరాక్ నాథ్ అనే ఎగ్జామ్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.




# ఐపీఎస్ పాఠశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు

సుల్తానాబాద్ ప్రభాత వార్త.....



క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులకు విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్, ఐపీఎస్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సును నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవి, జిల్లా కో ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, ఐపీఎస్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు మాట్లాడుతూ, సైంటిస్ట్ మేరీ క్యూరీ క్యాన్సర్ కారకాలను గుర్తించి రేడియం మూలకాన్ని కనుగొన్నందుకు, క్యూరీ జన్మదినాన్ని క్యాన్సర్ అవగాహన దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రస్తుత సమాజంలో క్యాన్సర్ అనేది పెనుభూతంగా తయారైందని, ముఖ్యంగా ఆడవారిలో రొమ్ము క్యాన్సర్, ఎండోమెట్రియల్ క్యాన్సర్, ఓవేరియన్ క్యాన్సర్ లాంటివి వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్యాన్సర్ వచ్చిందని భయబ్రాంతులకు లోనవకుండా ముందే పసిగట్టి డాక్టర్ ను సంప్రదించి, తగు నివారణ చర్యలు తీసుకోవడం వల్ల క్యాన్సర్ ను అరికట్టవచ్చునని అన్నారు. సాధ్యమైనంతవరకు స్వచ్ఛమైన కూరగాయలు, బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, బయట లభించే జంక్ ఫుడ్స్ ని బహిష్కరించడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఐపీఎస్ పాఠశాల విద్యార్థి

సుల్తానాబాద్ ప్రభాతవార్త...




రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఐపిఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని కావ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది . స్థానిక సెయింట్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 17 ఇయర్స్ ఖో ఖో బాలికల విభాగంలో కావ్య శ్రీ ఎంపిక ఖమ్మంలో జరిగే ఖో ఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి జట్టుకు ఎంపిక అయింది. విద్యార్థి ఎంపిక పట్ల ఇండియన్ పబ్లిక్ స్కూల్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ, వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్, సత్యం, శివ, సతీష్ , పాఠశాల బృందం అభినందించారు

## చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటి కార్యదర్శిగా రాజేశం

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన ములుక రాజేశంను తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటి కార్యదర్శిగా నియమిస్తూ ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన రాజేశం మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కమిటి కార్యదర్శిగా నియమించినందకు రాష్ట్ర కమిటికి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాజుల గంగ మల్లేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

చొప్పదండి వార్త



# వరి కొయ్యకాలు తగలపెట్టవద్దు

**బోయినిపల్లి, ప్రభాతవార్త:** బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత, పంటల నమోదు పరిశీలనలో భాగంగా రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక ప్రమాదాలు సంభవించడమే కాకుండా ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని,వరి కొయ్యకాలకు నిప్పుపెడితే భూమి సారాన్ని కోల్పోవడంతో పాటు దిగుబడి తగ్గుతుందని అలాగే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది, పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. గతంలో వరి పంటను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. అంతేకాకుండా పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు. అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు రావడం, పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు.మిషన్‌తో హార్వెస్టింగ్ చేసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు కొంత గడ్డిని కోసి తీసుకొచ్చుకుని మిగిలిన దానిని అక్కడే వదిలేస్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలతో పాటు గడ్డిని కూడా కాలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశమందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దని రైతులను విజ్ఞప్తి చేశారు.వరికొయ్యలను (కొయ్యకాలు) కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి.పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్ళు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు.వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. వరి కొయ్యలను పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పనిసరిగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుంది. తద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించొచ్చని రైతులకు సూచించడం జరిగింది.



## మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయండి

– మాల మహానాడు అధ్యక్షులు కనమల్ల చంద్రయ్య



**చొప్పదండి ప్రభాతవార్త:** మాలల మహాపాదయాత్రను మాల సోదరులు విజయవంతం చేయాలని మండల మాల మహానాడు అధ్యక్షులు కనమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి ఆశోద రాజయ్య, చొప్పదండి మాల సంఘం అధ్యక్షులు గొలిపెల్లి మోహన్ అన్నారు. జాతీయ మాల మహానాడు తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాలల ఐక్యతకు సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా చేపడుతున్న ఈ మాలల మహా పాదయాత్రను చొప్పదండి పట్టణంతో పాటు మండల పరిదిలోని అన్ని గ్రామాల మాల సోదరులు విజయవంతం చేయాలని కోరారు. భద్రాచాలంలో అక్టోబర్ 25న రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పాదయాత్రను చెపట్టారని భద్రచాలం నుండి హైద్రాబాద్ వరకు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్రను చెపడుతున్నారని ఈ పాదయాత్ర కరీంనగర్ జిల్లా కేంద్రానికి ఈనెల 10 న చెరుకుంటుందని అన్నారు. 10వ తేది ఆదివారం రోజున మాల సోదరులు ప్రతి గ్రామం నుండి ఇంటికొకరు స్వచ్చందంగా తరలివచ్చి పాదయాత్రకు సంఘీబావం తెలుపాలని కోరారు. మాలల, మాల ఉపకులాల ఐక్యతను చూసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంగు తినాలని అన్నారు. మాల విద్యార్థులు మేదావులు యువకులు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# తడి చెత్త ,పొడి చెత్త,ఆరు గ్యారంటీ ల పై అద్భుత కళా ప్రదర్శన

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండలం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య,పూదూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర, శ్రీలత, అనుముల శిరీష, మరియు గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మద్యాహ్న భోజన చార్జీలను పెంపు చేయాలని ఫుడ్ కమిటి కమీషన్‌కు వినతి



**చొప్పదండి ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల మద్యాహ్న భోజన చార్జీలను పెంపు చేయాలని తెలంగాణ ఎస్.సి., ఎస్.టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు బాలరాం నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. శ్రీనివాస్‌రావులు ఆహర భద్రత కమీషన్ సభ్యులు ఒరుగంటి ఆనంద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి విద్యార్థికి మద్యాహ్న భోజనం బియ్యం 150 గ్రాములు ఇస్తున్నారని అ బియ్యం విద్యార్థులకు సరిపోవడం లేదని దీనిని 300 గ్రాములకు పెంచాలని కోరారు. విద్యార్థులకు కాల్షియం లోపం ఎక్కువగా ఉండడం వలన కొడిగ్రుడ్డును రోజు విడిచి రోజు ఇస్తున్నారని దీనిని ప్రతి రోజు ఇవ్వాలని కోరారు. మద్యాహ్న భోజనం బియ్యంతోపాటు పప్పు దినుసులును సరఫరా చేయాలని కోరారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో మాదిరిగా ప్రతి శుక్రవారం మంసాహారాన్ని అందించాలని కోరారు. ఈ విషయమై స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.

# దళారుల పాలు అవుతున్న ధాన్యం

### కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా తూకం వేయకపోవడంతో నష్టపోతున్న రైతులు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన దాన్యం దళారుల పాలవుతోంది.రైతులకు ధర తక్కువ చెల్లించి కొంతమంది వ్యాపారులు నిలువునా దోచుకుంటున్నారు.పచ్చివడ్ల పేరుతో తక్కువ ధర చెల్లించి రైతులను మోసం చేస్తున్నారు.పండించిన పంటను విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తూకం వేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ఐకెపి,కో ఆపరేటివ్ సొసైటీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని పోసినా తూకం వేయడం ప్రారంభించక పోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నారు.ప్రభుత్వ మద్దతు ధర 2320 రూపాయలు ఉండగా ప్రైవేట్ వ్యాపారులు పచ్చిదాన్యం (తూర్పార బట్టకుండా,ఆరబెట్టకుండా) రూ.1800లకు,ఆరబెట్టిన ధాన్యం 2050కి కొంటున్నారు.ధాన్యం ఆరబెట్టి,తూర్పారబట్టడానికి డబ్బు ఖర్చు చేయడం,ఆరబెడితే క్వింటాకు కనీసం ఆరేడు కిలోలు తగ్గడం,కేంద్రంలో పోసి రోజుల తరబడి వేచి చూడడమెందుకని ఎక్కువ మంది రైతులు పచ్చిదాన్యాన్నే ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు.కొద్దిమంది రైతులు ధర ఎక్కువ వస్తుందని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకుండా కేంద్రాలలో ఆరబోసారు. ఆ కొద్దిపాటి దాన్యాన్ని కూడా ఇంత వరకు కొనడం ప్రారంభించడం లేదు.ప్రైవేట్ వ్యక్తులకు 1800 నుండి 2050 రూపాయ లకు విధి లేక వారికి అమ్మాల్సి వస్తుందని దానివల్ల నష్ట పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, తొందరగా కొనుగోళ్ల ప్రారంభించి రైతులు నష్టపోకుండా చూడాలని కోరుతున్నారు.



## బీర్‌పూర్ మండలంలో ఇప్పటి వరకు అత్యధికంగా

### 602 ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్స్

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఎమ్మెల్సీ ఎలక్షన్లో సందర్బంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్లు ఇప్పటి వరకు 602 మంది మాత్రమే నమోదు చేసుకున్నట్లు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్ల ప్రక్రియలో సహాయం చేస్తున్న తుంగూర్ గ్రామానికి చెందిన నూర వినోద్ తెలియజేశారు.వెబ్‌సైట్ ఓపెన్ అయినా మొదటి రోజు నుండి అప్లికేషన్స్ ప్రాసెస్ కంప్యూటర్ ఆపరేటర్ నరేష్ అప్రూవల్ చేస్తున్నారు.ఓటర్ నమోదు చేసుకునే వారికి సందేహాలు ఉంటే సలహాలు సూచనలు అందిస్తున్నారు. రెవెన్యూ అధికారులు.అందరికీ అందుబాటులో ఉంటున్నారు.బీర్‌పూర్ మండలంలో ఇప్పటి వరకు అత్యధికంగా గ్రాడ్యుయేట్ ఓటు హక్కును నమోదు చేయడం ఇదే మొదటిసారి అని ఇంత వరకు ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడు కూడా ఓటు హక్కు నమోదు కాలేదని తెలిపారు.ఇప్పటి కూడా ఓటు హక్కు నమోదు చేసుకొని వారు రెండో విడతలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని చదువుకున్న వారు ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకోవడం తమ బాధ్యతగా భావించాలి అని గ్రాడ్యుయేట్ పూర్తిచేసి ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు తెలియజేశారు.

## కొత్తపేట రాజారాంపల్లి గ్రామాల్లో జెసి సందర్శన

**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని కొత్తపేట,రాజారాంపల్లి గ్రామాల్లో గురువారం జగిత్యాల జాయింట్ కలెక్టర్ (లోకల్ బాడీ) బి.గౌతంరెడ్డి ఆకస్మిక తనిఖీ సందర్శన చేశారు.మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ,కుల తదితర అంశాలతో కూడిన సమగ్ర సర్వేను కులగణన సర్వే కార్యక్రమానికి విచ్చేసి సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ బి.గౌతంరెడ్డి తగు సూచనలు చేశారు.



# ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- 44 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ

లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకున్న కొనరావు పేట మండలానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.12లక్షల 44 సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పల్లిమక్త గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధ పడుతున్న నిరుపేదలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి సిఎం సహాయ నిధి తోడ్పాటును అందిస్తుందని, అందులో భాగంగానే రాజీవ్ ఆరోగ్య పరిమితిని 10లక్షలకు పెంచిందని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా కార్యదర్శులు కచ్చకాయల ఎల్లయ్య, ప్రభాకర్, ఉపాధ్యక్షుడు వెంగలి వెంకన్న, నాయిని ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, అప్పాల నాగభూషణం, ఎర్రవెల్లి విజయ్, తీగల హరీష్ గౌడ్, ఐదరి శ్రీనివాస్, భాస్కర్ రావు, బుర్ర రమేష్ గౌడ్, కార్తీక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నాగేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి, ప్రభాతవార్త.

ఎల్లప్పుడూ పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత వ్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడల ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చులకు సహాయం అందించాలని సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న రుద్రంగి మండల కేంద్రంలో లబ్ధిదారులకు మంజూరైన 3లక్షల 8వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద అనారోగ్య బాధితులకు సిఎంఆర్ఎఫ్ భరోసా నిలుస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగానే రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. అనంతరం ఇటీవల మరణించిన గంగం గోవర్ధన్, సుద్దాల భూమయ్య, దయ్యాల లక్ష్మి, దారిశెట్టి పెద్ద బాలయ్య, ఉరడి బక్కన్న



చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెలుకల తిరుపతి, సామ మోహన్, తర్రె మనోహర్, బైరి గంగ మల్లయ్య, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, దాసరి గంగారాజం, దువ్వక గంగాధర్, లచ్చిరెడ్డి, మహేష్, శ్రీనివాస్‌తోపాటు తదితరులున్నారు.

# అంబాలలో ఘర్షణ.... రెండు కేసులు నమోదు

**- నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు**

**-- సిఐ హరికృష్ణ**

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో దాడి, చొరబాటుకు సంబంధించి పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులోని నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. నవంబర్ 5 దేశిని రాజయ్య తన ఇంటి నిర్మాణ పనుల నిమిత్తం ఇసుక కోసం అంబాల వాగు వద్దకు వెళ్ళాడు. అదే సమయంలో అంబాల గ్రామానికి చెందిన బోయిని శ్రావణ్, రాజయ్య ట్రాక్టర్ తాళం తీసుకోని గ్రామ పంచాయతీ అంబాల వద్దకు వెళ్ళాడు. గ్రామపంచాయతీ కార్యాలయంలో దేశిని రాజయ్య, బోయిని శ్రావణ్ లు పరస్పరం వాగ్వాదానికి దిగి శ్రావణ్, రాజయ్యలు ఇద్దరు గొడవపడగా అదే రోజు సాయంత్రం రాజయ్య, అతని కుమారులు దేశిని తిరుపతి, దేశిని శ్రీకాంత్, గుర్రం రాజేష్ తదితరులు అంబాల వంతెన వద్ద బోయిని శ్రావణ్ ను అడ్డుకోని కర్రలతో కొట్టి బెదిరించాడు. బుధవారం (6వ తేది)బోయిని వనమ్మ (శ్రావణ్ తల్లి) పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. ఇదే విషయంలో అదే రోజున అదనంగా దేశిని రాజయ్య, అతని



కుమారులు తిరుపతి, శ్రీకాంత్, గుర్రం రాజేష్, మరికొందరు కలిసి బోయిని శ్రీకాంత్ ఇంట్లోకి చొరబడి శ్రావణ్ కు మద్దతు ఇస్తున్నారని ఆరోపిస్తూ అతని పై దాడి చేశారు. శ్రీకాంత్ ఫిర్యాదు చేయడంతో మరో కేసు నమోదు చేశారు. ఈ నమోదు అయిన రెండు కేసులలోని నిందితులైన దేశిని రాజయ్య, అతని కుమారుడు దేశిని శ్రీకాంత్, కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన గుర్రం రాజేష్, వంగపల్లి గ్రామానికి చెందిన గట్టు రాకేష్ లను గురువారం అరెస్టు చేసి వారి వద్ద నుండి కారును సీజ్ చేసి వారిని రిమాండ్ కు తరలించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# బిసి కుల గణన అభినందనీయం

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కుల గణన చేపట్టడం అభినందనీయమని చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య అన్నారు. గతంలో విద్య, ఉద్యోగ ప్రమోషన్లలో అన్ని రంగాలలో బిసిలకు అన్యాయం జరిగిందని, ఇప్పటికైనా బిసి మేధావులు, రాజకీయ నాయకులు ముక్తకంఠంతో అందరూ ఏకమవ్వాలని అన్నారు. చట్ట సభల్లో బిసిలకు రిజర్వేషన్ వచ్చేంత వరకు పోరాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. బిసి నాయకులు, విద్యార్థి సంఘాలు, రాజకీయ నాయకులు పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించే వరకు పోరాటం చేయాలని అన్నారు. ప్రభుత్వం సర్వే సక్రమంగా నిర్వహించి ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర బిసి కుల గణన సర్వే చేస్తున్న సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక శాసన సభ్యులు ఆది శ్రీనివాస్‌కు పెంటయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎంఆర్ చెక్కుల పంపిణీ

కొనరావుపేట, ప్రభాతవార్త.



అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకున్న కొనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామానికి చెందిన తొట్ల సురేష్‌కు 32,500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోతే రాంరెడ్డి గురువారం లబ్ధిదారుడు తొట్ల సురేష్‌కు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివంగల రాములు, బెజగం ధర్మయ్య, నోముల వీరేందర్ రెడ్డి, కొలకాన్ శ్రీనివాస్, అంబటి శేఖర్, మోతే మైపాల్ రెడ్డి, అంబటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## కొడుకు చేసిన తప్పుకు తల్లి కిడ్నాప్

వేములవాడ, ప్రభాతవార్త.

కొడుకు చేసిన తప్పుకు తల్లిని కిడ్నాప్ చేసిన ఘటన వేములవాడ మండలం కొడుముంజ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... ఒరిస్సా నుంచి కూలి పని చేయడానికి శ్రీనివాస్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి కొడుముంజ గ్రామానికి వచ్చి నివాసముంటున్నారు. కూలీ పనుల కోసం మనుషులు కావాలని మహారాష్ట్రకు చెందిన లాలూ దివాకర్ అనే వ్యక్తి శ్రీనివాస్ ఇంటికి ఇటీవల వచ్చాడు. దీంతో కూలీలను పంపేందుకు లక్ష రూపాయలు దివాకర్ నుంచి శ్రీనివాస్ తీసుకున్నాడు. డబ్బులు తీసుకొని ఎంతకు కూలీలను పంపించకపోవడంతో కోపోద్రిక్తుడైన దివాకర్ ఎనిమిది మందితో శ్రీనివాస్ ఇంటికి వచ్చి, శ్రీనివాస్ అందుబాటులో లేకపోవడంతో అతని తల్లి బలవంతంగా ఇంటి నుంచి తీసుకెళ్లాడు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి పంపిణీ చేశారు. వివిధ వ్యాధులతో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఈ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామంలో ఐదుగురికి 2,60,000 రూపాయల చెక్కులను రామస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, లింగంపల్లి అజయ్, దారం రామచంద్రం, పొంచెట్టి తిరుపతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో మరణించిన వ్యక్తికి రూ. 5 లక్షల పరిహారం

**- ప్రభుత్వ విప్ చేతుల మీదుగా అందజేత**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణానికి చెందిన ఆడెపు గంగాధర్ 2023 జనవరిలో ఎల్‌టి వైర్ తగిలి విద్యుత్ ప్రమాదానికి గురై మరణించారు. ఈ సందర్భంగా ఆడెపు గంగాధర్ కు సెస్ విద్యుత్ సహకార సంస్థ నుండి 5 లక్షల రూపాయల పరిహారం చెక్కు మంజూరు కాగా ఆ చెక్కును ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా గంగాధర్ భార్య ఆడెపు మాధవికి గురువారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మిరాజం, సెస్ ఏఈ సిద్ధార్థ పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు

**- ఎపిఎం పద్మ**

**- ఐదు గ్రామాల్లో ధాన్యం**

**-కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

ముత్తారం, ప్రభాతవార్త.

రైతులు కష్టపడి పండించిన ధాన్యం దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎపిఎం పద్మ అన్నారు. ముత్తారం మండల కేంద్రంతోపాటు మచ్చుపేట, మైదంబండ, హరిపురం, కేశనపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం ఎపిఎం పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని రైతులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సిసి రాధిక, తిరుపతి, ఐకెపి సిబ్బంది, రైతులు, హమాలీలు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెట్టెం రామయ్య పోషక్క కుమార్తె శ్రావణి రోహిత్‌ల వివాహ వేడుకలు మంథనిలోని ఎల్ఆర్ కన్వెన్షన్‌లో గురువారం జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వెంట మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు బగ్గని మొగిలి, పెట్టెం స్వామి, కొలిపాక శంకర్, అల్లం లక్ష్మీరాజ్యం, బగ్గని శ్రీనివాస్ తదితరులున్నారు.

## నేడు రెండు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని నేడు రెండు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఎపిఎం పద్మ తెలిపారు. ఐకెపి ఆధ్వర్యంలో ఖమ్మంపల్లి, జిల్లెలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు, ఆయా గ్రామాల రైతులు ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు.

## సదర్ ఉత్సవాలను విజయవంతం చేయండి

**- మంథని డివిజన్ యాదవ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్**

రామగిరి ప్రభాతవార్త :



ఈ నెల 10వ తేదీన జండా చౌరస్తా, పెద్దపల్లిలో యాదవుల ఆధ్వర్యంలో జరగబోయే యాదవ సదర్ సమ్మేళనం ఉత్సవాలకు మంథని నియోజకవర్గ యాదవులందరూ భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంథని నియోజకవర్గ యాదవ సంఘం యువజన అధ్యక్షులు గిరవేణ ప్రవీణ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత జరిగే ఈ సదర్ సయ్యాట కార్యక్రమం దేశమంతా జరుగుతుందని, దీనిలో భాగంగానే ఈ సంవత్సరం పెద్దపల్లి జండా చౌరస్తా వద్ద సాయంత్రం జరగబోయే సదర్ ఉత్సవాలకు యాదవులందరూ విధిగా హాజరై యాదవుల ఐక్యత చాటాలని ఈ సందర్భంగా యాదవులను కోరారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

పెగడపల్లి- ప్రభాతవార్త :

పెగడపల్లి మండల కేంద్రంలో ఉన్న ఆర్అండ్‌బి రోడ్డు నుండి కస్తూరిబా స్కూలు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ నిధులు నుండి రూ.12 లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు తెలిపారు. ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దృష్టికి స్థానిక నాయకులు ఒరుగల శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్ తీసుకెళ్లగా స్పందించి రూ.12 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు నాయకులు సంది మల్లారెడ్డి, కదారి తిరుపతి, తడగొండ రాజు, పూసాల తిరుపతి, బండారి శ్రీనివాస్, చెట్ల కిషన్, చాట్ల ప్రశాంత్, కస్తూరిబా స్కూలు సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలో చెందోళీ ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ దాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని దళారులను విక్రయించి మోసపోకూడదన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,ప్యాక్స్ చైర్మన్ గందె వెంకటమాధవరావు,తహశీల్దార్ వరదన్,ఎంపిఓ వైస్ చైర్మన్ పూరపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి,చెందోళి ప్యాక్స్ వైస్ రేవెళ్ల సత్తయ్య,డైరెక్టర్లు కొమురయ్య,రామిరెడ్డి,నాగయ్య,రవి,వెంకన్న,మాజీ సర్పంచ్‌లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,దాసరి తిరుపతి,ప్యాక్స్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ స్ట్రోక్‌తో ఎల్ఐసీ ఏజెంట్ మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన అన్నబోయిన సత్యనారాయణ (64) బుధవారం రోజున రాత్రి సమయంలో చాతిలో నొప్పి అంటూ బాధను వ్యక్తం చేస్తూ హార్ట్ స్ట్రోక్‌తో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మృతుడు గత కొన్ని సంవత్సరాలుగా ఎల్ఐసీ ఏజెంట్‌గా కొనసాగుతూ కుటుంబాన్ని పోషించుకుంటు వస్తున్నాడు. ఈ క్రమంలో గత రెండు నెలల నుండి స్వల్ప అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం నాడు హార్ట్ స్ట్రోక్‌తో చనిపోయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎల్ఐసీ బ్రాంచీ ఆవరణంలో ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం (లియాఫీ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభ కార్యక్రమంలో ఏజెంట్లు పాల్గొని నివాళ్ళు అర్పించారు. సత్యనారాయణ మృతి పట్ల ఏజెంట్లు, ఆఫీస్ ఉద్యోగులు, సిబ్బంది ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ వెంకటరమణ, అసిస్టెంట్ మేనేజర్ అనిల్, లియాఫీ అధ్యక్షుడు పొల్సాని బాపురావు, ప్రధాన కార్యదర్శి వేముల వీరస్వామి, ఏజెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మృతుడి స్వగ్రామం నవాబుపేటకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను లియాఫీ సంఘ నాయకులు ఓదార్చారు.

# మంథని వార్త

## మంథని అగ్రికల్చర్ మార్కెట్‌లో ఉచిత వైద్య శిబిరం

మంథని,రూరల్ ప్రభాతవార్త :



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంథని అగ్రికల్చర్ మార్కెట్‌లో గురువారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని అగ్రికల్చర్ సెక్రటరీ సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ అగ్రికల్చర్ మార్కెట్ సిబ్బందికి, రైతులకు, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా సెలవులతో సంబంధం లేకుండా రాత్రి పగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**వార్తకు స్పందన**

## నీటి సమస్య ఇక తీరినట్లే..

**- సెంటినరీకాలనీలో డిపిఓ పర్యటన**

**- వార్త కథనానికి స్పందించిన అధికారులు**

రామగిరి ప్రభాతవార్త

ఈనెల 4న వార్త దినపత్రికలో ప్రచురించిన కార్మికులు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను తొలగించండి అనే వార్త కథనానికి అధికారులు స్పందించారు.రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో గత కొంతకాలంగా సింగరేణి కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలపై పన్నూరు తాజా మాజీ ఎంపీటీసీ చింతం మహేష్ వార్త పత్రిక ద్వారా ప్రకటన విడుదల చేశారు. నీటి సమస్య గురించి వార్త దినపత్రికలో కథనం రావడంతో ఎట్టకేలకు ప్రభుత్వ అధికారుల దృష్టికి వెళ్ళింది. వార్త కథనంపై స్పందించిన డిపిఓ వీర బుచ్చయ్య సింగరేణి ఉన్నత అధికారులను పిలిపించుకొని నీటి సమస్యల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.సింగరేణి కార్మిక కుటుంబాలకు నీటి సమస్యపై ప్రత్యామ్నాయ మార్గ చర్యలు చేపట్టాలని డిపిఓ సింగరేణి అధికారులకు సూచనలు చేశారు. సింగరేణి అధికారులు ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో ఇంతకు ముందు వేసినటువంటి మూడు బోర్లకు మోటర్లు బిగించి వాటి ద్వారా ఫిల్టర్ బెడ్డుకు పంపించి అక్కడి నుండి సెంటినరికాలనీ ప్రాంత ప్రజలకు నీటి సరఫరా చేస్తామని డిపిఓ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, డివైఎస్సి రామకృష్ణ మరియు జియాలజిస్ట్ అధికారులతో పాటు పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చింతం మహేష్ , మాజీ జెడ్పిటిసి గంట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రామగిరి ప్రభాతవార్త



ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏ.పి.ఎం స్వరూప రాణి, ఏ.వో శ్రీకాంత్ లు అన్నారు. గురువారం రామగిరి మండలంలోని కల్వచర్ల ,లొంక కేసారం, రత్నాపూర్ నాగేపల్లి నవాబుపేట, బేగంపేట లద్నాపూర్ ,రాజాపూర్ సెంటర్లను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపిఎం,ఏవో లు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి ఓ.పి.ఎం.ఎస్ చేసి డబ్బులు వచ్చే విధంగా చూడలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమణారెడ్డి,ఏ.ఈ.వో లు అరవింద్, నవీన్, సీ.సీ లు శంకర్, బాపు, శోభ మరియు కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.ఐకెపి సెంటర్ నిర్వాహణ కోసం సొంత భూమి ఇచ్చిన రేండ్ల దంపతులు.. కల్వచర్ల గ్రామస్తులు రేండ్ల శారద కుమార స్వామి దంపతులు సుమారు 10 ఎకరాల తమ సొంత భూమిని ఎటువంటి రుసుము లేకుండా రెండు నెలల పాటు ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించడం కోసం రైతుల సౌకర్యార్థం ఇవ్వడం జరిగింది. కల్వచర్ల గ్రామం మారుతి నగర్ లో రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టేందుకు భూమి లేకపోవడంతో ఈ సమస్యను రేండ్ల శారద కుమారస్వామి కి వివరించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అర్థం చేసుకుని మారుతి నగర్ లో తనకున్నటువంటి భూమిలో 10 ఎకరాలు ఐకెపి కోసం ఈ ఖరీఫ్ సీజన్ కి ఎటువంటి రుసుము లేకుండా తన భూమిని ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఐకెపి సెంటర్ల నిర్వాహకుల సౌకర్యార్థం తనకు సంబంధించిన రూము కూడా షెల్టర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని ప్రతి సమస్య పరిష్కారం కోసం ముందుంటున్న రేండ్ల శారద కుమారస్వామి దంపతులను రైతులతో పాటు పలువురు గ్రామస్తులు అభినందించారు.

# నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

...... రా మగుండంకల్వర్ట్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ 30 వ డివిజన్ మల్లిఖార్జున నగర్ లో నిర్మాణంలో ఉన్న కల్వర్ట్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల సౌకర్యార్ధం పట్టణ ప్రగతి నిధులతో రూ 12.00 లక్షల వ్యయంతో ఈ కల్వర్ట్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కల్వర్ట్ నిర్మాణం పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా ప్రజలకు ఉపయోగంలోకి తీసుకువస్తామని అన్నారు. ఆనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సింగరేణి ఆర్ జి వన్ కమ్యూనిటి హాల్ లో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీకి అర్హులను ఎంపిక చేయడానికి నిర్వహిస్తున్న శిబిరాన్ని మేయర్ సందర్శించారు. అర్హులైన శారీరక వికలాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లను త్వరలో శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో అర్హులైన వారందరికీ పరిమితి లేకుండా ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారు సంక్షేమ శాఖకు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వేణు గోపాల్ రావు, వికలాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ కొట్టె రాజయ్య , ఐ సి డి ఎస్ సి డి పి ఓ అలేఖ్య , వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సంతోష , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా ఎమ్మెల్యే విజ్జన్నకు జన్మదిన వేడుకలు

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ , ప్రజా నాయకుడు చింతకుంట విజయరమణ రావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా గ్రామ రైతులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ విజ్జాన్న ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని పెద్దపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచేందుకు ఆ భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు... ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య , రాజమల్లు , ప్రభాకర్ , రాజేశం , సురేష్ , రాహుల్ , శ్రీకాంత్ , మల్లయ్య , మహేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామా పంచాయతీ ట్రాక్టర్‌లకు జియో టాగ్

పెగడపల్లి- ప్రభాతవార్త :

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో ఉన్న ట్రాక్టర్లకు గురువారం జిపిఎస్ ఇన్‌స్టాల్ చేయటం జరిగిందని ఎవపిడివో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహేంథర్, కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ట్రైనర్ గా అబ్బ రమేష్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



.....ఇటీవల ఇంపాక్ట్ సంస్థ నిర్వహించిన శిక్షణ తరగతులలో ..స్థానిక ఇంగ్లీష్ టీచర్ ,మోటివేషనల్ స్పీకర్ అబ్బ రమేష్ మాస్టర్ ట్రేనర్గా సర్టిఫికెట్ పొందారు. ఈ మేరకు హైద రాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ సంస్థ నిర్వా హకులు గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ పత్రాలను అందుకున్నారు. ఈ సంద ర్భంగా రమేష్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంతో తాను యువత భావితరాల నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# కరాటే సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త :



తెలంగాణ స్పోర్ట్స్ ఖికరాటే డుఖి అసోసియేషన్ ఆదేశాలు మేరకు ఈనెల 24 వ తారీకు పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 వరకు కరాటే సమావేశం నిర్వహిస్తామని జిల్లా ట్రెజరర్ హరీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ కొమురయ్య , స్టేట్ ట్రెజరర్ జనరల్ సెక్రెటరీ మల్యాల రామస్వామి హాజరవు తారన్నారు .ఈ సమావేశా నికి కరాటే అసోసియేషన్ మిత్రులు హాజరుకావాలని కోరారు .

# రైతులు పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలి

ఓదెల ప్రభాత వార్త



పశువులకు అంటు వ్యాధులు రాకుండా గాలికుంటు వ్యాధి టీకాలు వేసుకోవాలని ఓదెల మండల పశువైద్యాధికారి డాక్టర్ మల్లేశం తెలిపారు కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో ఓదెల మండలంలోని కొమురె కొమిరె గ్రామం లో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయం తో పాటు పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని అదేవిధంగా పాడి రైతులకు దూడల పెంపకంపై అవగాహన కల్పించారు. నట్టలనివారణ మందులను, మినరల్ మిక్చర్ పౌడర్ ను అందించారు. గోపాలమిత్ర ద్వారా పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందిన్నారు. దీని విలువ 600 రూపాయలు ఉంటుందని ప్రభుత్వ రాయితీపై రైతులకు 250 రూపాయలకే అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు 315 , గర్భకోశ వ్యాధి చికిత్సలు 46, కృత్రిమ గర్భధారణ 4, దూడల నట్ట నివారణ మందులు 36, తాగించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు గోపతి ప్రవీన్, కొండ్ర ఓదేలు, శీపతి మహేశ్, పశుసంవర్ధక శాఖ ఆఫీస్ సిబ్బంది ,మునేదర్, స్రవంతి, నాగరాజు , గణేష్,పాడి రైతులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఓదెల ప్రభాత వార్త.

ఓదెల మండలంలోని గూడెం. బయమ్మపల్లి. ఇందుర్తి గ్రామాలలో



ఐకెపి. సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో రైతులతో కలిసి ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎలాంటి వడ్ల కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత మన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుది అని వారన్నారు అదేవిధంగా సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ ప్రభుత్వమని. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని. అలాగే, సన్న వడ్లకు ప్రతి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పడాల రాజు తెలుసూరి కొమురయ్య ఆర్బిఎస్ మాజీ మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ నాయకులు బండారి శ్రీనివాస్ యాదవ్ సిసి మల్లయ్య తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థినీ, విద్యార్థులకు ఉలెన్ బ్లాంకెట్స్ పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



శీతాకాలం వస్తున్న ందున సందర్భంగా జిల్లాలోని షెడ్యూల్ కులాల వసతి గృహా లలో ఉంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ గురు వారం ఉలెన్ బ్లాంకెట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్, సహాయ సాంఘిక సంక్షేమాధికారి ఎం.సత్యనారాయణ, జిల్లాలోని వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

# 2024 సంవత్సరమునకు ఉత్తమ ఓటరు అవగాహన



## ప్రచార అవార్డుకు నామినేషన్ల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటు విలువ,ఓటు హక్కు వినియోగించుకోవడంపై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి,భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.మీడియా హౌస్‌ల నుంచి 2024 సంవత్సరమునకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో,ఆన్‌లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 2025 జనవరి 25న అందజేయనున్నట్లు తెలిపారు.డిసెంబర్ 10, 2024 లోగా తమ సిఫార్సును రాజేష్‌కుమార్ సింగ్,అండర్ సెక్రెటరీ (కమ్యూనికేషన్) ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా నిర్వచన్ సదన్ ,అశోక రోడ్ న్యూడిల్లీ 110001 చిరునామాకు పంపాలని పేర్కొన్నారు.ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు గాను క్రింద చూపిన నిబంధనలు,షరతులు వర్తిస్తాయని తెలిపారు. ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్/సోషల్‌మీడియా విభాగాల్లో అవార్డులు అందిస్తారన్నారు. ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు తీసుకున్న ప్రసార సమయం, సామార్థ్యం,ప్రజలపైచూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారని తెలిపారు.ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య,ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు,పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్‌లింక్/ఫుల్ సైజ్ ఫోటో కాపీ/న్యూస్ పేపర్ ప్రింట్ కాపీ ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు.టెలివిజన్,రేడియో ఎంట్రీలకు ప్రసారమైన కార్యక్రమం వ్యవధి,ఫ్రీక్వెన్సీ,మొత్తం ప్రసార సమయం వివరాలను సిడి,డివిడి,లేదా పెన్‌డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు.ఆన్‌లైన్/సోషల్ మీడియా పోస్టులు,బ్లాగ్‌లు,ట్వీట్‌లు లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను,వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్ /ఆన్‌లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు.2024 సంవత్సరంలోనే ప్రసారం,ప్రచురణ లేదా ఆన్‌లైన్‌లో పోస్టు చేయబడాలని ఇతర బాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు.ప్రతి ఎంట్రీకి సంస్థ పేరు,చిరునామా,టెలిఫోన్,ఫ్యాక్స్ నంబర్లు,ఈమెయిల్,తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు.ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత,సరికొత్త ప్రచార పద్దతులు,ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని తెలిపారు.

# ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- కోకోకోల సంస్థ పరిశ్రమ స్థాపనకు అనువైన స్థలం పరిశీలన - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**మంథని,ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంథని మండలంలోని ఆరెంద, అడవి సోమనిపల్లి గ్రామాలలో గురువారం పర్యటించారు. ఆరెంద గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వే తీరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 192 లో కోకో కోలా కంపెనీ స్థాపనకు గుర్తించిన 80 ఎకరాల స్థలాన్ని కోకోకోలా కంపెనీ ప్రతినిధులు, టి.జి.ఐ.ఐ.సి వైస్ చైర్మన్ ఎండి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆరెంద గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యుమరేటర్ లకు వాస్తవిక వివరాలతో కూడిన సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్లను సందర్శించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వెంకటాపురం నుంచి గ్రామం నుంచి ప్రత్యేక తరగతులకు హాజరయ్యేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కలెక్టర్, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల జాబితా అందించాలని, సదరు విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలో కోకో కోలా అంతర్జాతీయ సంస్థ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ రాజయ్య, టి.జి.ఐ.ఐ.సి చీఫ్ ఇంజనీర్ వినోద్ కుమార్, టి.జి.ఐ.ఐ.సి జోనల్ మేనేజర్ పద్మజ, డిప్యూటీ జోనల్ మేనేజర్ మహేశ్వర్ , హెడ్మాస్టర్ శ్రీలత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం సమస్యల పరిష్కారం కోసం కాల్ సెంటర్ ఏర్పాటు

**- సమస్యలుంటే 7995050781కు రైతులు సంప్రదించాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ధాన్యం సమస్యల పరిష్కారం కోసం కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఫోన్ నెంబర్ 7995050781కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జిలు గన్ని సంచులు, లారీల వంటి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఫోన్ నెంబర్‌కు 7995050780 నెంబర్‌కు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# మున్సిపల్‌లో కార్మికుల నియామకాలపై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల అక్రమ నియామకాల గురించి,గురువారం అదనపు కలెక్టర్ గౌతంరెడ్డికి వినతిపత్రం మున్సిపల్ కౌన్సిలర్ జ్యోతిరఘు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జయశ్రీ మాట్లాడుతూ కౌన్సిల్ తీర్మాణం లేకుండా,ఇంచార్జ్ చైర్మన్,కమీషనర్,కౌన్సిల్ అనుమతి లేకుండా,కలెక్టర్ అనుమతి లేకుండా కార్మికులను కొత్తగా తీసుకొని కార్మికులను నియమించి వేతనం కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. సానిటేషన్ విభాగానికి సంబంధించి నియామకాలు,కార్మికుల తొలగింపు వారి ఇష్టారీతిగా చేయడం జరిగిందని,కనీసం కమీషనర్లకు తెలియకుండా నియామకాలు,తొలగించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని,మున్సిపాలిటీ సంబంధించిన రెండు ట్రాక్టర్లు మిస్సింగ్ అయ్యాయని ఇప్పటి వరకు వాటి వివరాలు ఇవ్వలేదని,పూర్తి విచారణ జరిపి సంబంధిత అధికారులపైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు పిర్యాదు అందించారు.



## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకారం అవసరం

**- గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి**

**- గోదావరిఖని వన్‌టౌన్ పోలీసు ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకారం అవసరమని గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి అన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానగర్‌లో కార్డెన్ సర్చ్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగానగర్‌లోని ప్రతి ఇంటిల్లో తనిఖీలు నిర్వహించారు. అనుమతి పత్రాలు సరిగ్గా లేని 111 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకన్నారు. కొన్ని యాజమానుల వివరాలు తెలుసుకొని, మరికొన్ని లైఫ్ ట్యాఖ్స్ అయిపోవడంతో వాటికి జరిమానాలు విధించి వదిలారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణ, అక్రమ దందాలను అరికట్టేందుకు కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమానితులకు ఎవరూ ఇండ్లు కిరాయికి ఇవ్వవద్దని, ఎవరైనా కాలనీల్లో అనుమానంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సొషలిస్ట్ సమాజ సాధనే అమర వీరులకు నిజమైన నివాళి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త*

సోషలిస్ట్ సమాజాన్ని సాధించడమే అమర వీరులకు నిజమైన నివాళి అని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాల సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుండి వర్తక సంఘం వరకు నాయకులు ర్యాలీ నిర్వహించి అనంతరం అమరవీరుల సంస మరణ సభను నిర్వహించారు. ముందుగా ఎర్రజెండాను డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య ఎగురవేసి అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ(ఎం.ఎల్) మాస్ లై న్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూపెట్టుబడిదారీ దోపిడి సమాజాన్ని ఓడించి, కార్మిక, కర్షక, కష్టజీవుల, స్త్రీల సమాన హక్కులను సాధించడం కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడిని, భూస్వాముల పెత్తందారుల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. దేశంలో పెట్టుబడిదారీ భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని అన్నారు. దీని మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారని, కోర్టులను పాలకులు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటునా న్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. నేడు రైతాంగానికి పండించిన పంటలకు పాలకులు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను నిండా ముంచుతున్నారని, ఇది తప్పుడు మద్దతు అని విమర్శి ంచారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కనీసం రైతు బీమా గానీ, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వడం లేదని అన్నారు. దేశ ంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రైవేటీకరణ, సరళీకరణ, గ్లోబలైజేషన్ విధానాలతో దేశాన్ని సామ్రాజ్య వాదులకు, పెట్టుబడిదారీ వర్గాలకు తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవోద్యమంలో అసువులు బాసిన తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, జంపాల ప్రసాద్, జార్జిరెడ్డి,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ క్యాంపెయిన్ స్టేట్ లెవల్ వర్క్‌షాప్‌లో బిజెపి జిల్లా అధ్యక్షుడు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



బిజెపి ఆర్గనైజేషనల్ ఎలక్షన్ క్యాంపెయిన్ స్టేట్ లెవల్ వర్క్‌షాప్ సికింద్రబాద్‌లోని రాజరాజేశ్వర గార్డెన్స్‌లో గురువారం జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డితోపాటు ప్రభారీ ఆరుముళ్ల పోచం, సభ్తయవ ప్రముఖ్ పోల్సాని సంపత్ రావు, క్యాతం వెంకట రమణ, నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి పెద్దపల్లిలో బిజెపి సభ్యత్వంపై వివరించినట్లు తెలిపారు.

## బ్రిడ్జి పనుల్లో నాణ్యత పాటించాలి

*హుజూర్‌నగర్ టౌన్ : ప్రభాతవార్త*

హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో గోవిందపురం వెళ్లే రహ దారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులలో నాణ్యత పాటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మ అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులను పార్టీ నాయకులతో పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా నాణ్యతతో బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. నిర్మాణ పళ్ళను త్వరితగతిన పూర్తి చేసుకొని వాహనదారులకు, స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేపాకుల మురళి, త యోహాను, శీలం శీను ఎలక సోమయ్య గౌడ్, నరసింహారావు అబ్రహం, వెంకటి తదితరులు పాల్గొన్నారు

## అవినీతి చైర్మన్ ను తొలగించాలంటూ డైరెక్టర్ల రాజీనామా

*నవంబర్ 7, ప్రభాతవార్త*

:మండల పరిధిలోని సర్వారం సింగిల్ విండో చైర్మన్ వీరం రెడ్డి శిబిరెడ్డిని పదవి నుంచి తొలగించాలంటూ సంఘం డైరెక్టర్లు రాజీనామా చేశారని సంఘం ఉపాధ్యక్షులు గుమ్మడెల్లి కృష్ణకుమారి తో ఆరుగురు డైరెక్టర్లు డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సర్వారం సహకార సంఘాన్ని చైర్మన్ శంబిరెడ్డి అవినీతిమయం చేశాడని ఆరోపించారు. గతంలో జరిగిన ధాన్యం కొనుగోలు విషయంలో 77 వేల బస్తాల కుంభకోణం చేశారని ఆరోపించారు. రైతులకు ఎంతో అవసరమైన ఎరువుల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం వహించారని ఇప్పటికి గోదాంలో నాలుగు సంవత్సరాల క్రితం వచ్చిన 5 00 మందు కట్టల బస్తాలు మగ్గుతున్నాయని తెలిపారు. సర్వారంలో గోదాం నిర్మించిన విషయంలో పది లక్షల అవినీతికి పాల్పడ్డారని చైర్మన్ తో పాటు మరో డైరెక్టర్ తో కలిసి మిగిలిన వారికి తెలియకుండా ఈ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. సొసైటీ కార్యాలయాన్ని నిర్మించకుండానే ఆ పేరుతో రైతులకు సంబంధించిన సొమ్మును రెండు లక్షల రూపాయలు డ్రా చేశారని ఆరోపించారు. అర్హులైన రైతులకు అందించాల్సిన రుణాలను తన తన బంధువుల పేరుతో అనుచరులకు రుణాలు ఇచ్చారని ఆరోపించారు. ఏడాది నుంచి డైరెక్టర్లతో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించకుండా మినిట్ బుక్ ను కూడా తీసుకుని వెళ్లి చైర్మన్ శంబిరెడ్డి తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

## బీసీలను మోసగించింది గత పాలకులే

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్7,

ప్రభాతవార్త: స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీల వెనుక బాటుతనానికి పాలకులు అనుకరించిన విధానాలే కారణమని బిసి హక్కుల సాధనసమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు .బుధవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో ఓట్లు మావే. సీట్లు మావే అనే నినాదంతో బీసీలను చైతన్యం చేస్తామని తెలిపారు . బీసీలనే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రచించినట్లు చెప్పారు. బీసీ లు ఏమార్పుగా ఉండటంతో శాసనసభ లో బీసీ ఎమ్మెల్యేల సంఖ్య 23 నుంచి 19 కి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా ,ఉద్యోగ రంగాల్లో బీసీలు తీవ్రంగా మోసపోయారని అవన్నీ బీసీలకు దక్కాలంటే రాజ్యాధికారం ఒకటే మార్గమని చెప్పారు . రాష్ట్రంలో ఎస్టి, ఎస్సీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ లు ఉన్నాయని 60 శాతం ఉన్న బిసిలకు మాత్రమే అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . నాలుగు శాతం జనాభాకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వటం ఎంటని ప్రశ్నించారు .ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లు తగ్గించేంతవరకు పోరాటం చేయాలని అన్నారు .ఈ సమావేశంలో రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ ,పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ,రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు

*హుజూర్‌నగర్ టౌన్ : ప్రభాతవార్త*

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు లో రోజు వారిగా పని చేసి దినసరి కూలీల వేతన కూలి రేట్లు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శ్రీను రైస్ మిల్లర్స్ యజమానులను కోరారు. హుజూర్ నగర్ గురువారం రైస్ మిల్ దినసరి కూలీల జనరల్ బాడీ సమావేశం చింతల వెంకటమ్మ, మోదాల గోపమ్మల అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా శ్రీలం. శ్రీను మాట్లాడుతూ రైసుమిల్లర్స్ తో గతంలో చేసుకున్న రెండు సంవత్సరాల అగ్రిమెంట్ డిసెంబర్ 2024 నాటికి పూర్తి అవుతున్నందున తిరిగి అగ్రిమెంట్ చేసుకో నుటకు మిల్లర్స్ అసోసియేషన్ కి డిమాండ్స్ కోరికల పత్రాన్ని ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న కూలి పై 50 పెంచాలని అలవెన్సులు పెంచాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు

## పాలకవీడుప్రాథమికోన్నత పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమావేశం

*ప్రభాతవార్త పాలకవీడు నవంబర్ 7:*



ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయి కాంప్లెక్స్ సమావేశాలలో భాగంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం పాలకవీడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాన్ పహాడ్ లో జరగగా నేరేడుచర్ల గరిడేపల్లి పాలక వీడు మండలాల పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో జీవశాస్త్రం బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల బోధనా అభ్యసనను మెరుగు పరుచుకొనే కార్యక్రమం లో భాగంగా ప్రతీ నెల కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ సమావేశాల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయులు బోధనలో కొత్తమెళకువలను నేర్చుకొని నూతన సిలబస్ కి అనుగుణంగా బోధన జరపాలని సూచించారు.....ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో వైద్య విద్యను అభ్యసించాలనే సంకల్పం బలపడాలంటే జీవశాస్త్ర బోధన నూతనం మార్గాల్లో కొనసాగాలని సూచించారు...మన చుట్టు ఉండే పరిసరాలలో ఉండే జంతు వృక్ష జాతుల అధ్యయనం పై విద్యార్థులకు ఆసక్తి కలిగించేలా విద్యార్థి ఆధారిత బోధనాభ్యసన కృత్యాలను చేపట్టాలని తెలిపారు...ఈ సమావేశంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కొండా లింగయ్య గారూ... ఉపాధ్యాయులు బూర వెంకటేశ్వర్లు...శౌరీ.. శ్రీనివాసరెడ్డి...సైదయ్య మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాలుపంచుకున్నారు.